

జోడు రమేష్ కుమార్
చీఫ్ బ్యూరో
+91 99592 92159

KADILIMCHE VAARTHA Telugu daily

# కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL


సంపుటి : 06 సంచిక : 145 పేజీలు : 08, వెల రూ. 5రూ/ ఆదివారం- 16 - నవంబర్- 2025

Ananthapuramu. Vijayawada. Tirupati. Visakhapatnam. tadepalligudem. Guntur. Kurnool. Nellore. Srikakulam. Rajamahendravaram. Kadapa. Ongole. Chittoor. Hyderabad. mahabubnagar.


## నౌగామ్‌లో పేలుడు ఉగ్రకుట్ర కాదు.. ప్రమాదమే

శాంపిల్స్ తీస్తుండగా భారీ విస్ఫోటనం

ఈ దాడి తమ పనేనని ప్రకటించిన

జైషేకు చెందిన అనుబంధ సంస్థ

ఉగ్రవాద సంస్థ ప్రకటనను ఖండించిన డీజీపీ




ఢిల్లి : జమ్ము కశ్మీర్‌లోని నౌగామ్ పోలీస్ స్టేషన్‌లో సంభవించిన భారీ పేలుడులో 9 మంది మృతి చెందగా, పలువురు గాయపడ్డారు. ఈ పేలుడు వెనుక ఉగ్రవాద కుట్ర ఉందన్న ప్రచారంపై రాష్ట్ర డీజీపీ నళిన్ ప్రభాత్ స్పందించారు. ఉగ్రవాద కుట్ర ప్రచారాన్ని ఆయన తోసిపుచ్చారు. మిగతా..2లో

## ఆ నియోజకవర్గాల్లో 27 ఓట్లతో జేడీయూ అభ్యర్థి... 30 ఓట్లతో బీఎస్పీ అభ్యర్థి గెలుపు

మూడు స్థానాల్లో 100 లోపు ఓట్లతో విజయం సాధించిన అభ్యర్థులు

192 స్థానాల్లో పోటీ చేస్తే ఒకేచోట గెలిచిన బీఎస్పీ

ఆ ఒక్కచోట కూడా కేవలం 30 ఓట్ల ఆధిక్యంతో విజయం



బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో పలు నియోజకవర్గాల్లో పోరు చివరి వరకు ఉత్కంఠగా సాగింది. చివరి రౌండ్ వరకు హెూరాహెూరీగా సాగి అతి తక్కువ మెజార్టీతో గెలుపొందిన అభ్యర్థులు ఉన్నారు. మూడు స్థానాల్లో అభ్యర్థులు 100 లోపు మెజార్టీతో విజయం సాధించడం విశేషం. రాష్ట్రంలో బీఎస్పీ గెలుచుకున్న ఏకైక సీటు కూడా కేవలం 30 ఓట్లతో గెలవడం గమనార్హం. 243 స్థానాలున్న బీహార్‌లో బీఎస్పీ 192 స్థానాల్లో అభ్యర్థులను నిలబెట్టింది. రామ్‌గడ్ నియోజకవర్గం నుంచి బరిలోకి దిగిన సతీశ్ కుమార్ యాదవ్ తన సమీప బీజేపీ అభ్యర్థి అశోక్ కుమార్ సింగ్‌పై 30 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. మిగతా..2లో

## వరల్డ్ ఎకనమిక్ ఫోరం ఎండీ జెరెమీ జుర్గెన్స్ తో మంత్రి లోకేశ్ భేటీ




- ఏపీని గ్లోబల్ గ్రీన్ ఎనర్జీ హబ్‌గా మార్చేందుకు ప్రణాళికలు సిద్ధం
- పునరుత్పాదక ఇంధన రంగంలో 115 బిలియన్ల పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యం
- పెరుగుతున్న సైబర్ దాడుల నేపథ్యంలో రాష్ట్రంలోనే నిపుణులను తయారు చేస్తామని వెల్లడి
- కీలక రంగాల్లో డబ్ల్యూఈఎఫ్ సహకారం అందించాలని కోరిన లోకేశ్
- ఏపీ ప్రభుత్వానికి తోడ్పాటు అందిస్తామని జెరెమీ జుర్గెన్స్ హామీ

## రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి

# ఆలోచనలనూ పంచుకోగలిగాం

- పెట్టుబడుల ద్వారా పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయన్న సీఎం
- దావోస్ తరహాలో ఈ సెషన్లు నిర్వహించగలిగామని వెల్లడి
- విశాఖ సీఐఐ సదస్సు వాలిడిటరీ సెషన్‌లో ప్రసంగించిన సీఎం చంద్రబాబు




అమరావతి : విశాఖలో జరుగుతున్న 30వ - భాగస్వామ్య సదస్సు వాలిడిటరీ సెషన్?లో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగించారు. రెండు రోజుల సీఐఐ భాగస్వామ్య సదస్సు ఇవాల్టితో ముగుస్తుందన్నారు. వివిధ దేశాల నుంచి 30కి పైగా మంత్రులు ఈ భాగస్వామ్య సదస్సుకు హాజరయ్యారని తెలిపారు. భాగస్వామ్యాలు, పెట్టుబడులు, ఎంవోయూలు ఇలా 67 సెషన్లను రెండ్రోజుల్లో నిర్వహించగలిగామని సీఎం వివరించారు. దావోస్ తరహాలో ఈ సెషన్లను నిర్వహించగలిగామని హర్షం వ్యక్తం చేశారు. సదస్సు ద్వారా పెట్టుబడులు మాత్రమే కాదు ఆలోచనల్ని కూడా పరస్పరం పంచుకోగలిగామన్నారు. 60 దేశాలకు చెందిన ప్రతినిధులు భాగస్వామ్య సదస్సుకు హాజరయ్యారని తెలిపారు. 700కు పైగా

## ముతాల మూలాలు తేల్చండి.. విశాఖ గోమాంసం ఘటనపై పవన్ కల్యాణ్ సీరియస్

- ★విశాఖ గోమాంసం నిల్వలపై డిప్యూటీ సీఎం పవన్ సీరియస్
- ★ముఠాల మూలాలను వెంటనే తేల్చాలని పోలీసులకు ఆదేశం
- ★నిందితులు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరిక
- ★పోలీస్ కమిషనర్‌తో స్వయంగా మాట్లాడి వివరాలు సేకరణ
- ★కోల్డ్ స్టోరేజీలో 1.89 లక్షల కిలోల గో మాంసం స్వాధీనం మిగతా..2లో

## కేంద్ర మాజీ మంత్రి ఆర్‌కే సింగ్‌పై బీజేపీ వేటు..



- పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారని ఆరోపణ
- బీహార్ ఎన్నికల్లో గెలిచిన మరుసటి రోజే చర్యలు తీసుకోవడంపై చర్చ
- ఎన్డీయే, నితీశ్ ప్రభుత్వంపై విమర్శలు చేసినందుకు వేటు

క్రమశిక్షణా చర్యల్లో భాగంగా బీజేపీ అధిష్ఠానం కీలక నిర్ణయం తీసుకుంది. కేంద్ర మాజీ మంత్రి, బీహార్‌కు మిగతా..2లో

## గత ఆరు దశాబ్దాల్లో గిరిజనలను గాలికి వదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వాలు

- గుజరాత్ పర్యటనలో ప్రధాని
- జన్‌జాతీయ గౌరవ్‌దివస్ వేడుకల్లో పాల్గొన్న మోదీ




ఢిల్లి : వేల సంవత్సరాలుగా భారతదేశ చైతన్యంలో గిరిజనులు అంతర్భాగంగా ఉన్నారని స్వాతంత్ర్య ఉద్యమంలో ఆదివాసీలు అందించిన సహకారాన్ని దేశం మరచిపోదని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఆరు దశాబ్దాలుగా కాంగ్రెస్ ప్రభుత్వాలు గిరిజనవర్గాల్ని గాలికి వదిలేసిందని విమర్శించారు. గిరిజనుల ఆరాధ్యదైవం బిర్సాముండా పుట్టినరోజు సందర్భంగా గుజరాత్‌లోని నర్మదాలో జన్‌జాతీయ గౌరవ్‌దివస్ వేడుకల్లో ప్రధాని పాల్గొన్నారు. ఈ మేరకు మాట్లాడారు. 'గతంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాలు గిరిజనులను వదిలేశారు. ఆ కారణంగా విద్య, పోషకాహార లోపం కొనసాగి, ఆ ప్రాంతాలు దురదృష్టానికి గుర్తింపుగా మారాయి. ఆదివాసీ ప్రాంతంలో సికిల్‌సెల్ వ్యాధి ప్రమాదకరంగా మారింది. దీన్ని ఎదుర్కొనేందుకు గిరిజనప్రాంతాల్లో డిస్పెన్సరీలు, మెడికల్ సెంటర్లు, ఆస్పత్రుల సంఖ్యను పెంచాం. దేశంలో 6కోట్ల మంది ఆదివాసీలకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాం.

## పేదరికం మూలంగానే రాష్ట్రంలో నక్సలైట్లు!

## మంత్రి సీతక్క కీలక వ్యాఖ్యలు

- పేదరిక మూలంగానే ఈ రాష్ట్రంలో నక్సలైట్లు వచ్చారని అన్నారు.
- కోటి మంది మహిళలను స్వయం సహాయక సంఘాల్లో చేర్చాలని, వారందరినీ కోటీశ్వరులు చేయాలనే సంకల్పంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తోందన్నారు.




హైదరాబాద్: పేదరిక మూలంగానే ఈ రాష్ట్రంలో నక్సలైట్లు వచ్చారని మంత్రి సీతక్క కీలక వ్యాఖ్యలు చేశారు. శనివారం ప్రజా భవన్‌లో ఏర్పాటు చేసిన మండల సమాఖ్య అధ్యక్షుల రాష్ట్ర స్థాయి సదస్సులో ముఖ్య అతిథిగా మంత్రి సీతక్క పాల్గొన్నారు. నూతనంగా మండల సమాఖ్య అధ్యక్షులుగా ఎన్నికైన అందరికీ ఆమె అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. పేదరిక మూలంగానే ఈ రాష్ట్రంలో నక్సలైట్లు వచ్చారని అన్నారు. మరి ముఖ్యంగా శ్రీకాకుళం వంటి మారుమూల ప్రాంతాల్లో వడ్డీ వ్యాపారుల దోపిడీ భరించలేక ఎన్నో విప్లవ ఉద్యమాలు పుట్టుకొచ్చాయన్నారు. అందుకే కొప్పుల రాజు వంటి ఐఏఎస్‌లు మహిళా సంఘాలను ఏర్పాటు చేసి వడ్డీ లేని రుణాలు అందజేశారని వివరించారు. కోటి మంది మహిళలను స్వయం సహాయక సంఘాల్లో చేర్చాలని, వారందరినీ కోటీశ్వరులు చేయాలనే సంకల్పంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తోందన్నారు.

**'గ్లోబ్‌ట్రాటర్' ఈవెంట్.. జియో హాట్‌స్టార్ ఆసక్తికర పోస్టు** మిగతా..2లో

## జూబ్లీహిల్స్‌లో ఘన విజయం వేళ రాహుల్ గాంధీని కలిసిన సీఎం రేవంత్ రెడ్డి బృందం




2

- ఢిల్లీలో రాహుల్‌గాంధీని కలిసిన సీఎం రేవంత్ రెడ్డి బృందం
- జూబ్లీహిల్స్ ఎన్నిక ఫలితం గురించి రాహుల్‌కు వివరించిన రాష్ట్ర నేతలు
- ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌కు శుభాకాంక్షలు తెలిపిన రాహుల్‌గాంధీ

## రాహుల్ గాంధీతో రేవంత్ రెడ్డి భేటీ..

## జూబ్లీహిల్ కొత్త ఎమ్మెల్యే నవీన్ యాదవ్ హాజరు

- ❖సమావేశానికి హాజరైన భట్టి, మహేశ్ గౌడ్
- ❖జూబ్లీహిల్స్ విజయం, రాష్ట్ర రాజకీయాలపై ప్రధానంగా చర్చ
- ❖త్వరలో జరగనున్న స్థానిక ఎన్నికలపైనా చర్చ




హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో ఢిల్లీలో సమావేశమయ్యారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ విజయం సాధించిన మరుసటి రోజే ఈ భేటీ జరగడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ కీలక సమావేశంలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ కూడా పాల్గొన్నారు. తెలంగాణ నుంచి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, జూబ్లీహిల్స్ నూతన ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ఈ భేటీకి హాజరయ్యారు. ప్రధానంగా జూబ్లీహిల్స్ గెలుపు, రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతంపై నేతలు చర్చించినట్లు సమాచారం. దీంతో పాటు త్వరలో జరగనున్న

## ఫలితాలు వచ్చి 24 గంటలు గడవకముందే కాంగ్రెస్ గూండాయిజం చేస్తోంది

- పార్టీ కార్యకర్తపై దాడి చేశారంటూ కేటీఆర్ ఆగ్రహం
- మేం గతంలో ఎన్నో ఎన్నికల్లో గెలిచినప్పటికీ ఇలా చేయలేదని వ్యాఖ్య
- కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని హామీ




హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఫలితాలు వెలువడి 24 గంటలు కూడా గడవకముందే కాంగ్రెస్ గూండాయిజానికి పాల్పడుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. తాము కూడా ఎన్నో ఎన్నికల్లో గెలిచినప్పటికీ ఇలాంటి దాడులకు పాల్పడలేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ శ్రేణులు నిన్న రాత్రి విజయగర్వంతో ఊరేగింపు నిర్వహించాయని, ఎలాంటి పరిస్థితుల్లోనైనా కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు. తమ కార్యకర్తపై దాడికి పాల్పడినందుకు కాంగ్రెస్ పార్టీ బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. దొంగ ఓట్లు, గూండాగిరి, డబ్బులు పంచి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలిచారని

మొదటి పేజీ తరువాయి

## గత ఆరు దశాబ్దాల్లో గిరిజనలను గాలికి వదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వాలు

కొత్త జాతీయ విద్యావిధానం కింద స్థానిక భాషల్లో చదువుకునే సౌకర్యం కల్పించాం. గిరిజన సమాజానికి చెందిన పిల్లలు కేవలం భాష కారణంగా పేదవారిగా మారేవారు. ఇప్పుడు స్థానిక భాషల్లో చదువుకుని ముందుకు సాగుతున్నారు. దేశాభివృద్ధిలో వీలైనంత ఎక్కువగా పాల్గొంటున్నారు. గిరిజనల సంక్షేమానికి బీజేపీ పెద్ద పీట వేస్తోంది. మౌలిక సదుపాయాలను కల్పిస్తోంది. రాష్ట్రపతి ద్రౌపదిముర్ము, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, అరుణాచల్‌ప్రదేశ్, నాగాలాండ్ సీఎంలు సహా పలువురు కేంద్రమంత్రులు, గవర్నర్లు ఆదివాసీలే. ఇటీవల క్రికెట్ ప్రపంచ కప్ గెలిచిన మహిళా జట్టులో ఒక గిరిజన క్రీడాకారిణి ఉంది' అని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. అంతకుముందు, ఆ తర్వాత దేశంలో నిర్మితమవుతున్న తొలి బుల్లెట్ రైల్వే కారిడార్ ప్రాజెక్టును ప్రధాని నరేంద్రమోదీ పరిశీలించారు. సూరత్?లోని అంత్రోలి ప్రాంతం దగ్గర నిర్మాణంలో బుల్లెట్ రైల్వే ప్రాజెక్టు పనుల పురోగతిని పరిశీలించారు. 508కిలోమీటర్ల ఈ కారిడర్‌ను త్వరలో అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ప్రధాని మోదీ నర్మదా జిల్లాలోని దేదియాపాడాలో పర్యటించారు. గిరిజన స్వాతంత్ర్య సమరయోధుడు బీర్సా ముండా 150వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. సగ్బరాలోని దేవ్‌మోగ్రా గ్రామంలో గిరిజనుల కుల దేవత పందోరి మాత ఆలయంలో మోదీ పూజలు నిర్వహించారు. అనంతరం రూ.9,700 కోట్ల వ్యయంతో కూడిన పలు మౌలిక సదుపాయాలు, అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించి, శంకుస్థాపన చేశారు.

## జూబ్లీహిల్స్‌లో ఘన విజయం వేళ రాహుల్ గాంధీని కలిసిన సీఎం రేవంత్ రెడ్డి బృందం

హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించిన వేళ సీఎం రేవంత్ రెడ్డి సహా ఆ పార్టీ కీలక నేతలు ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానాన్ని కలిశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్? గాంధీని కలిసి జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితం గురించి వివరించారు. ఇంతటి ఘనవిజయానికి కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరినీ రాహుల్ అభినందించారు. మరోవైపు ముఖ్యమంత్రి బృందంతో పాటు వెళ్లిన జూబ్లీహిల్స్? ఎమ్మెల్యే నవీన్ ?యాదవ్? రాహుల్? గాంధీని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నవీన్? యాదవ్?కు రాహుల్? గాంధీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్? కుమార్? గౌడ్?, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్?? తదితరులు పాల్గొన్నారు. ఈ భేటీలో రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై చర్చకు వచ్చినట్లుగా తెలుస్తోంది.

## రాహుల్ గాంధీతో రేవంత్ రెడ్డి భేటీ.. జూబ్లీహిల్ కొత్త ఎమ్మెల్యే నవీన్ యాదవ్ హాజరు

స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై కూడా చర్చించినట్టు తెలుస్తోంది. జూబ్లీహిల్స్ ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డిపై పార్టీ అధిష్ఠానం అసంతృప్తితో ఉందంటూ కొన్ని వార్తలు ప్రచారంలోకి వచ్చాయి. అయితే, ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే రాహుల్ గాంధీతో రేవంత్ రెడ్డి భేటీ కావడం ఆ ఊహాగానాలకు తెరదించినట్లయింది. ఈ సమావేశం ద్వారా పార్టీలో నాయకత్వంపై పూర్తి విశ్వాసం ఉందని అధిష్ఠానం సంకేతాలు పంపినట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## ఫలితాలు వచ్చి 24 గంటలు గడవకముందే కాంగ్రెస్ గూండాయిజం చేస్తోంది

ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ గూండాయిజం ఇలాగే కొనసాగితే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు. నిన్న రాత్రి కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన విజయోత్సవ ఊరేగింపుతోనే ఎవరిది అహంకారమో తేటతెల్లమైందని ఆయన అన్నారు. గతంలో తాము అనేక ఉప ఎన్నికల్లో విజయం సాధించామని, అప్పుడు కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు కూడా దక్కలేదని గుర్తు చేశారు. అలాంటి సమయంలో తాము కాంగ్రెస్ పార్టీ గుర్తును గాడిద మీద ఎక్కించి ఊరేగించామా? అని ప్రశ్నించారు. ఒక ఉప ఎన్నిక గెలిచినందుకే ఇంత అహంకారమా అని ఆయన ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ పార్టీ గుర్తు కారును క్రేన్‌తో లాక్కెళ్లడం సరికాదని అన్నారు. రహమత్‌నగర్‌లో బీఆర్ఎస్ కార్యకర్త రాకేశ్‌పై కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేసిన ఘటన కలకలం రేపింది. తీవ్ర గాయాలు కావడంతో ఆయనకు ఎస్ఆర్ నగర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ దాడిని కేటీఆర్ తీవ్రంగా ఖండించారు.


## నౌగామ్‌లో పేలుడు ఉగ్రకుట్ర కాదు.. ప్రమాదమే

ఇది ప్రమాదవశాత్తు జరిగిందని ఆయన వెల్లడించారు. హర్యానాలోని ఫరీదాబాద్‌లో ఉగ్ర మాడ్యూల్‌ను ఛేదించిన అధికారులు, అక్కడి నుంచి పెద్ద మొత్తంలో పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. వాటి నుంచి నమూనాలు (శాంపిల్స్) సేకరిస్తుండగా భారీ విస్ఫోటనం జరిగింది. ఇది ప్రమాదవశాత్తు జరిగిందని భావించినప్పటికీ, జైషేకు అనుబంధ సంస్థ అయిన పీపుల్స్ యాంటీ ఫాసిస్ట్ ఫోర్స్ ఈ దాడి తమ పనేనని ప్రకటించింది. అయితే డీజీపీ దీనిని ఖండించారు. ఇది ప్రమాదవశాత్తు జరిగిన ఘటన అని స్పష్టం చేశారు. డీజీపీ మీడియాతో మాట్లాడుతూ, ఫరీదాబాద్ నుంచి స్వాధీనం చేసుకున్న పేలుడు పదార్థాలను ఫోరెన్సిక్ పరీక్షకు పంపించేందుకు సిద్ధం చేశామన్నారు. ఫోరెన్సిక్ సిబ్బంది అత్యంత జాగ్రత్తగా ఉన్నప్పటికీ, దురదృష్టవశాత్తు పేలుడు సంభవించిందని తెలిపారు. మృతి చెందిన తొమ్మిది మందిలో ముగ్గురు ఫోరెన్సిక్ సిబ్బంది, రాష్ట్ర వైద్య సంస్థకు చెందిన ఒకరు, ఇద్దరు క్రైమ్ ఫొటోగ్రాఫర్లు, ఇద్దరు రెవెన్యూ అధికారులు, ఒక టైలర్ ఉన్నారని ఆయన పేర్కొన్నారు. 32 మంది గాయపడగా, వారికి చికిత్స అందిస్తున్నట్లు వెల్లడించారు. పేలుడు ధాటికి పోలీస్ స్టేషన్ పూర్తిగా దెబ్బతిన్నదని, సమీపంలోని భవనాలు కూడా ప్రభావితమయ్యాయని ఆయన తెలిపారు. నౌగామ్ పోలీస్ స్టేషన్‌లో జరిగిన పేలుడుపై కేంద్ర హోంమంత్రిత్వ శాఖ స్పందించింది. ఈ దుర్ఘటనలో తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోయారని, 27 మంది పోలీసులు, ఇద్దరు రెవెన్యూ అధికారులు, ముగ్గురు పౌరులు గాయపడ్డారని పేర్కొంది. నౌగామ్ పేలుడుపై మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ (జమ్ము కశ్మీర్ డివిజన్) ప్రశాంత్ లోఖండే మాట్లాడుతూ, పేలుడు కారణంగా పోలీస్ స్టేషన్ భవనంతో పాటు చుట్టుపక్కల ఉన్న కొన్ని నిర్మాణాలకు తీవ్ర నష్టం వాటిల్లిందని తెలిపారు.

## కేంద్ర మాజీ మంత్రి ఆర్‌కే సింగ్‌పై బీజేపీ వేటు..

చెందిన సీనియర్ నేత ఆర్‌కే సింగ్‌ను పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. బీహార్ రాష్ట్ర ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించిన మరుసటి రోజే ఈ చర్య తీసుకోవడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారనే ఆరోపణలతో ఆయనపై ఈ వేటు వేసినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. కొంతకాలంగా ఆర్‌కే సింగ్ ఎన్డీయే నాయకత్వంపైనా, బీహార్‌లోని నితీశ్ కుమార్ ప్రభుత్వంపైనా తీవ్ర ఆరోపణలు చేస్తూ వార్తల్లో నిలుస్తున్నారు. ఈ నేపథ్యంలో పార్టీ ఆయనకు షోకాజ్ నోటీసు జారీ చేసింది. "మీరు పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. ఇది క్రమశిక్షణ ఉల్లంఘన కిందకు వస్తుంది. దీనివల్ల పార్టీకి నష్టం వాటిల్లింది. అందుకే మిమ్మల్ని పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నాం. మిమ్మల్ని పార్టీ నుంచి ఎందుకు బహిష్కరించకూడదో వారం రోజుల్లోగా వివరణ ఇవ్వాలి" అని బీజేపీ జారీ చేసిన నోటీసులో స్పష్టం చేసింది. గతంలో దౌత్యవేత్తగా, మన్మోహన్ సింగ్ హయాంలో కేంద్ర హోం సెక్రటరీగా పనిచేసిన ఆర్‌కే సింగ్, 2013లో బీజేపీలో చేరారు. బీహార్‌లోని ఆరా లోక్‌సభ స్థానం నుంచి 2014, 2019లలో రెండుసార్లు ఎంపీగా గెలిచారు. 2017లో మోదీ కేబినెట్‌లో కేంద్ర విద్యుత్ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. అయితే, 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఆయన ఓటమి పాలయ్యారు.

## ఆ నియోజకవర్గాల్లో 27 ఓట్లతో జేడీయూ అభ్యర్థి... 30 ఓట్లతో బీఎస్పీ అభ్యర్థి గెలుపు



కౌంటింగ్ ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగింది. అర్ధరాత్రి తర్వాత ఫలితాలు వెలువడ్డాయి. సతీశ్ కుమార్ యాదవ్‌కు 72,689 ఓట్లు రాగా, బీజేపీ అభ్యర్థికి 72,659 ఓట్లు వచ్చాయి. భోజ్‌పురి జిల్లాలోని సందేశ్ నియోజ కవర్గంలో జేడీయూ అభ్యర్థి రాధాచరణ్ షా సమీప ఆర్జేడీ అభ్యర్థి దీపుసింగ్‌పై 27 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. అగియాన్ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి మహేశ్ పాశ్వాన్ సమీప సీపీఐ(ఎంఎల్) అభ్యర్థి శివప్రకాశ్ రంజన్‌పై 95 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. నబీనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో జేడీయూ అభ్యర్థి చేతన్ ఆనంద్ 112 ఓట్ల మెజార్టీతో ఆర్జేడీ అభ్యర్థి ఆమోద్ కుమార్ సింగ్‌పై గెలుపొందారు. ధాకా నియోజకవర్గం స్థానాన్ని ఆర్జేడీ అభ్యర్థి పైసల్ రెహమాన్ గెలుచుకున్నారు. ఇక్కడి బీజేపీ అభ్యర్థి పవన్ కుమార్ జైస్వాల్ 178 ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఫోర్బస్‌గంజ్ అసెంబ్లీ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి మనోజ్ బిస్వాన్ 221 ఓట్ల ఆధిక్యంతో బీజేపీ అభ్యర్థి విద్యాసాగర్‌పై విజయం సాధించారు.

# ముఠాల మూలాలు తేల్చండి.. విశాఖ గోమాంసం ఘటనపై పవన్ కల్యాణ్ సీరియస్

మొదటి పేజీ తరువాయి

అమరావతి : విశాఖ నగరంలో భారీ ఎత్తున అక్రమ గోమాంసం నిల్వలు బయటపడిన ఘటనపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్రంగా స్పందించారు. ఈ దందా వెనుక ఉన్న ముఠాల మూలాలను తక్షణమే వెలికితీయాలని విశాఖ పోలీసులను ఆయన ఆదేశించారు. ఈ వ్యవహారంలో ఎవరి ప్రమేయం ఉన్నా ఉపేక్షించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఘటన వెలుగులోకి రాగానే ఆయన నేరుగా విశాఖ పోలీస్ కమిషనర్‌తో ఫోన్‌లో మాట్లాడి కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీఆర్ఐ అధికారులు మిత్రా కోల్డ్ స్టోరేజీలో జరిపిన దాడుల్లో 1.89 లక్షల కిలోల గోమాంసాన్ని స్వాధీనం చేసుకుని, కేసును పోలీసులకు అప్పగించినట్లు కమిషనర్ పవన్ కల్యాణ్‌కు వివరించారు. కోల్డ్ స్టోరేజ్ నిర్వాహకులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నామని తెలిపారు. ఈ మాంసాన్ని



ఎక్కడి నుంచి సేకరించారు, ఎక్కడికి తరలించాలని చూశారు, అనుమతుల్లో ఎలాంటి ఉల్లంఘనలు జరిగాయనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోందని కమిషనర్ పేర్కొన్నారు. దోషులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. అక్రమ గోవధ, గోమాంసం విక్రయాలు, ఎగుమతులను ఏ రూపంలోనూ సహించేది లేదని పవన్ తేల్చిచెప్పారు. ఎన్డీయే ప్రభుత్వం గోవధ నిషేధంపై ఎంత పటిష్టంగా పనిచేస్తుందో ఈ ఘటనే నిదర్శనమని అన్నారు. గతంలో తన దృష్టికి రాగానే పిఠాపురంలోని జంతు వధశాలను మూసివేయించిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు.


## రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి - ఆలోచనలనూ పంచుకోగలిగాం

మొదటి పేజీ తరువాయి

బీటూబీ సమావేశాలు జరిగాయన్నారు.

రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి - ఆలోచనలనూ పంచుకోగలిగాం: సీఎం చంద్రబాబు

దేశానికి ప్రధాని మోదీ లాంటి బలమైన నాయకత్వం ఉందని, కేంద్రంలో రాష్ట్రంలో సుస్థిర ప్రభుత్వాలున్నాయని ధీమా వ్యక్తం చేశారు. 2047 వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగానే ప్రణాళికల్ని పాలసీలను తయారు చేసుకుంటున్నామని తెలిపారు. గడచిన రెండు రోజులుగా సీఐఐ భాగస్వామ్య సదస్సు ద్వారా రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని చంద్రబాబు వెల్లడించారు. ఈ పెట్టుబడుల ద్వారా పెద్ద ఎత్తున ఉద్యోగ ఉపాధి అవకాశాలు కూడా కలుగుతాయని తెలిపారు. కార్మిక, ఆర్థిక, ఇన్?ఫ్రా సంస్కరణల్ని పరిశ్రమలకు అనుకూలంగా మార్చామన్నారు. దేశంలో ఎక్కడా లేనట్టుగా పారిశ్రామిక ప్రోత్సాహకాలకు ఎస్క్రో ఖాతాను ఆంధ్రప్రదేశ్ నిర్వహిస్తుందన్న చంద్రబాబు, దీనికి ప్రభుత్వ హామీ కూడా ఉంటుందని ప్రకటించారు. వచ్చే ఏడాది కూడా పెట్టబడుల సదస్సుకు మీరంతా హాజరు కావాలని ఆహ్వానం పలుకుతున్నానన్నారు. ఆంధ్రప్రదేశ్?లో తరచూ పర్యటించాలని పారిశ్రామిక వేత్తలందరినీ కోరారు. భాగస్వామ్య సదస్సుకు హాజరైన అతిథులకు ముఖ్యమంత్రి జ్ఞాపికలు అందించారు. వివిధ సంస్థలతో ఎంఓయూ కుదుర్చుకున్న ప్రభుత్వం : అంతకుముందు సెంటర్ ఫర్ ఎనర్జీ, సైబర్ రెజిలియన్స్ కేంద్రం ఏర్పాటుకు సీఎం చంద్రబాబు సమక్షంలో వరల్డ్ ఎకనామిక్ ఫోరం-ఏపీ ప్రభుత్వం ఎంఓయూ కుదుర్చుకున్నాయి. ఎనర్జీ సైబర్ రెజిలియన్స్ సెంటర్ ఎంఓయూ కార్యక్రమంలో మంత్రులు నారా లోకేశ్, గొట్టిపాటి రవికుమార్, ఫ్రాంటియర్ టెక్నాలజీస్ ఎండీ జెరెమీ జర్గెన్స్, సీఎస్ కె.విజయానంద్ పాల్గొన్నారు. ఏపీలో 160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. అతితక్కువ వ్యయంతో విద్యుత్ ఉత్పత్తి సాధించి సరఫరా చేయాలనేది కూటమీ ప్రభుత్వ ఆలోచన అని స్పష్టం చేశారు. ఇంధన రంగంలో అవసరమైన సైబర్ రక్షణ వ్యవస్థలను కూడా తయారు చేసుకోవాలని గుర్తుచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ సంస్కరణలు చేసి వినియోగాన్ని పెంచగలిగామని తెలిపారు. ఏఐ లాంటి టెక్నాలజీ వినియోగం ద్వారా విద్యుత్ పంపిణీ నష్టాలు, సరఫరా వ్యయం తగ్గించాలని సీఎం చంద్రబాబు కోరారు. తక్కువ వ్యయంతో నాణ్యమైన విద్యుత్ : 6 గిగావాట్ల సామర్థ్యంతో డేటా సెంటర్ విశాఖకు తీసుకురావాలనే ఆలోచన సాకారం అయ్యిందని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, ఆర్టీజీఎస్ శాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. తక్కువ వ్యయంతో నాణ్యమైన విద్యుత్ తయారు చేయటం కూడా ముఖ్యమైన అంశమని అభిప్రాయపడ్డారు. అధిక ధరలకు విద్యుత్ ఉత్పత్తి చేసి డేటా సెంటర్లకు సరఫరా చేస్తే వ్యయం కాబట్టి ఆధునిక టెక్నాలజీలపై ఆలోచన చేశారని గుర్తుచేశారు. సెంటర్ ఫర్ ఎనర్జీ అండ్ సైబర్ రెజిలియన్స్ సెంటర్ అనేది విద్యుత్ వ్యవస్థల రక్షణకు పని చేస్తుందని లోకేశ్ వివరించారు. ఏపీ అభివృద్ధి ప్రయాణంలో భాగస్వాములు కావాలని పారిశ్రామికవేత్తలను కోరారు. ఈ కేంద్రం కేవలం టెక్నాలజీ కోసం మాత్రమే కాదు, ఇంధన వ్యవస్థల రక్షణ కోసం ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. విద్యుత్ వ్యవస్థల సెక్యూరిటీ చాలా ముఖ్యమని తెలిపారు. సెంటర్ ఫర్ ఎనర్జీ, సైబర్ రెజిలియన్స్ కేంద్రం ఏర్పాటు చేసుకుంటున్నామని వెల్లడించారు. ఏపీలో ఇంధన భద్రత, సైబర్ సెక్యూరిటీ అంశాల్లో జాగ్రత్తలు తీసుకోవటం అభినందనీయమని జెరెమీ జెర్గెన్స్ తెలిపారు. సామాజికంగా, ఆర్థికంగా స్వావలంబన సాధించాలంటే ఈ తరహా కేంద్రాలు అవసరం అవుతుందన్నారు. కోర్డెలియా క్రూయిజెస్ ప్రతినిధులతో చంద్రబాబు భేటీ : అలాగే సీఐఐ భాగస్వామ్య సదస్సు లో కోర్డెలియా క్రూయిజెస్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్ తీర పర్యాటకాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడమే లక్ష్యమని, ఇందుకు కోర్డెలియా క్రూయిజెస్ కలిసి రావాలని సీఎం కోరారు. విశాఖ కాకినాడభీమునిపట్నం పోర్టుల నుంచి క్రూయిజ్ టూరిజం సేవలు అందించడంపై చర్చించారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రత్యేకంగా క్రూయిజ్ టెర్మినల్ సౌకర్యాలు, బీచ్ టూరిజం, వాటర్ అడ్వెంచర్ స్పోర్ట్స్‌పై కోర్డెలియా క్రూయిజెస్ ఆసక్తి కనబరిచింది. భేటీలో మంత్రి కందుల దుర్గేష్, అధికారులు పాల్గొన్నారు. విశాఖ సీఐఐ భాగస్వామ్య సదస్సులో ఇఫ్కో ఛైర్మన్ దిలీప్ నసూభాయ్ సంఘానీతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశం అయ్యారు. గ్రీన్ అమ్మోనియా, హైడ్రోజన్ ఆధారిత ఫెర్టిలైజర్ ప్లాంట్ల ఏర్పాటు, రైతులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందించే అంశాలపై ఇరువురి మధ్య చర్చ జరిగింది. బయో-ఫర్టిలైజర్, బయో-స్టిమ్యులెంట్ యూనిట్ల స్థాపనకు ఉన్న అవకాశాల పరిశీలించాలని ముఖ్యమంత్రి కోరారు. రాష్ట్రంలోని లక్షలాది మంది రైతులకు మేలు చేకూరే విధంగా ఇఫ్కోతో కలిసి పనిచేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. అబుదాబి తరహాలో రాష్ట్రంలో ఏఐ యూనివర్సిటీ : ఎల్జీ కెమ్ చీఫ్ సస్టైనబిలిటీ స్ట్రాటజీ ఆఫీసర్ యున్జోకోతో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అయ్యారు. రాష్ట్రంలోని కాకినాడ, మూలపేటల్లో నాఫ్తా క్రాకర్ కాంప్లెక్స్, పాలిమర్స్ మాన్యుఫాక్చరింగ్ యూనిట్ నెలకొల్పేందుకు



ముందుకు రావాలని ఎల్జీ కెమ్ సంస్థకు సీఎం ప్రతిపాదన చేశారు. జేఎస్‌డబ్ల్యుతో కలిసి ఎల్జీ కెమ్ ఏర్పాటు చేయదలిచిన కాథోడ్ యాక్టివ్ మెటీరియల్ తయారీ యూనిట్‌కు పూర్తి సహకారం అందిస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఏపీ సర్క్యులర్ ఎకానమీ పాలసీలో భాగంగా ప్లాస్టిక్ రీసైక్లింగ్ యూనిట్లను ఏర్పాటు చేసేందుకు వీలుందని సీఎం సూచించారు. డేటా సెంటర్, ఏఐ, క్వాంటమ్ ఇలా అన్ని రంగాల్లో ఏపీ ముందుకెళ్తోందని చెప్పారు. అబుదాబి తరహాలో రాష్ట్రంలో ఏఐ యూనివర్సిటీ ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తున్నామని, ఇందులో భాగస్వామి కావాలని సీఎం యున్జోకోను కోరారు. రాష్ట్రంలో ఆధునిక పర్యాటక రంగ అభివృద్ధి : గ్లోబల్ హాస్పిటాలిటీ రంగంలో ప్రముఖ సంస్థ అట్మాస్ఫియర్ కోర్ కంపెనీ ప్రతినిధులతో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అయ్యారు. ఆ సంస్థ దక్షిణాసియా ఎండీ సౌవాగ్య మొహాపాత్ర, గ్రూప్ ఎండీ సలీల్ పాణిగ్రాహితో ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చలు జరిపారు. రాష్ట్రంలో ఆధునిక పర్యాటక రంగ అభివృద్ధి, ప్రీమియం లగ్జరీ హోటళ్ల విస్తరణ వంటి అంశాలపై చర్చించారు. రాష్ట్రంలోని తిరుపతి, విశాఖపట్నం, అమరావతిలో అట్మాస్ఫియర్ కోర్ చేపట్టిన ప్రాజెక్టుల పురోగతి గురించి సీఎం చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు. ఈ మూడు ప్రాజెక్టులు వచ్చే మూడు సంవత్సరాల్లో పూర్తి చేస్తామని అట్మాస్ఫియర్ కోర్ సంస్థ ప్రతినిధులు వెల్లడించారు. ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసేందుకు సహకారం అందిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. గండికోటలో అడ్వెంచర్ రిసార్ట్స్, అరకు-అనంతగిరిలో హిల్ రిసార్ట్స్ ఏర్పాటుకు ఆలోచన చేయాలని సూచించారు. బొబ్బిలి-విజయనగరం ప్యాలెస్‌లను పరిశీలించి వాటిని పర్యాటకంగా ఎలా అభివృద్ధి చేయవచ్చనే దానిపై సూచనలివ్వాలని కోరారు. రిషికొండలో వరల్డ్ క్లాస్ రిసార్ట్స్ నిర్మించేందుకు అట్మాస్ఫియర్ కోర్ ప్రతినిధులు ఆసక్తి కనబరిచారని చంద్రబాబు తెలిపారు. ఈ సమావేశంలో మంత్రి కందుల దుర్గేష్, టూరిజం కార్పోరేషన్ ఛైర్మన్ నూకసాని బాలాజీ, టూరిజం శాఖ ఉన్నతాధికారులు అజేయ్ జైన్, ఆమ్రపాలిలు పాల్గొన్నారు.

## వరల్డ్ ఎకనమిక్ ఫోరం ఎండీ జెరెమీ జుర్గెన్స్ తో మంత్రి లోకేశ్ భేటీ

మొదటి పేజీ తరువాయి

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌ను గ్రీన్ ఎనర్జీ, సైబర్‌సెక్యూరిటీ రంగాల్లో గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళుతున్నామని, ఈ లక్ష్య సాధనలో ప్రపంచ ఆర్థిక వేదిక (వరల్డ్ ఎకనమిక్ ఫోరం - డబ్ల్యూఈఎఫ్) సహకారం అందించాలని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ కోరారు. విశాఖపట్నంలో వరల్డ్ ఎకనమిక్ ఫోరం సెంటర్ ఫర్ ఫ్రాంటియర్ టెక్నాలజీస్ మేనేజింగ్ డైరెక్టర్ జెరెమీ జుర్గెన్స్‌తో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యాలను, భవిష్యత్ ప్రణాళికలను ఆయన వివరించారు. మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, "2070 నాటికి కర్బన ఉద్గార రహిత దేశంగా మారాలన్న భారత ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ చిత్తశుద్ధితో పనిచేస్తోంది. 2040 నాటికి దేశంలో విద్యుత్ అవసరాలు రెట్టింపు కానున్న నేపథ్యంలో, పునరుత్పాదక ఇంధన వనరులపై ఆధారపడటం అత్యవసరం. మేము మార్పు కోసం వేచి చూడటం లేదు, మార్పును ముందుండి నడిపిస్తున్నాం. రాష్ట్రాన్ని ప్రపంచ గ్రీన్ ఎనర్జీ హబ్‌గా మార్చాలన్నదే మా సంకల్పం" అని స్పష్టం చేశారు. ఈ క్రమంలో పునరుత్పాదక ఇంధన రంగంలో 115 బిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, దేశ గ్రీన్ హైడ్రోజన్ లక్ష్యంలో 30 శాతం వాటాను ఏపీ నుంచే అందించాలని ధ్యేయంగా పెట్టుకున్నామని తెలిపారు. ఇవి కేవలం గణాంకాలు కావని, రాష్ట్ర విద్యుత్ భద్రతకు, ఆర్థిక ప్రగతికి, పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉన్నామని ఆయన వివరించారు.

సైబర్‌సెక్యూరిటీయే జాతీయ భద్రత

ప్రస్తుత డిజిటల్ యుగంలో సైబర్‌సెక్యూరిటీ జాతీయ భద్రతలో కీలక పాత్ర పోషిస్తుందని మంత్రి లోకేశ్ అన్నారు. "అక్టోబర్ 2023 నుంచి సెప్టెంబర్ 2024 మధ్య కాలంలోనే భారతదేశంలో 369 మిలియన్లకు పైగా సైబర్ దాడులు నమోదయ్యాయి. 2033 నాటికి ప్రపంచవ్యాప్తంగా సైబర్ దాడుల వల్ల కలిగే నష్టం 1 ట్రిలియన్ డాలర్లకు చేరుతుందని అంచనా. ఇది అత్యంత ఆందోళనకరమైన విషయం. ఈ దాడులు కీలక మౌలిక సదుపాయాలకు, ఆర్థిక వ్యవస్థకు పెను ముప్పుగా మారతాయి" అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ వేగంగా ఐటీ హబ్‌గా అభివృద్ధి చెందుతున్న తరుణంలో పరిశ్రమలు, రవాణా, విద్యుత్ వంటి కీలక రంగాలకు పటిష్టమైన సైబర్ భద్రత కల్పించడం అత్యంత ప్రాధాన్యతాంశమని లోకేశ్ పేర్కొన్నారు. "ఈ సవాలును అధిగమించడానికి మాకు ఒక గొప్ప అవకాశం ఉంది. రాష్ట్రంలోని విద్యార్థుల్లో 70 శాతం మంది సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, మ్యాథమెటిక్స్ కోర్సుల్లోనే ఉన్నారు. ఈ మానవ వనరులను సద్వినియోగం చేసుకొని, స్వదేశీ సైబర్‌సెక్యూరిటీ నిపుణులను తయారుచేస్తాం. తద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న 40 లక్షల సైబర్ నిపుణుల కొరతను తీర్చడంలో మా వంతు పాత్ర పోషిస్తాం" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. చమురు, విద్యుత్, సప్లయ్ చెయిన్ వంటి కీలక రంగాల్లో సైబర్‌సెక్యూరిటీ మూల్యాంకన నమూనాలను అమలు చేయడంలో సహకరించాలని, ముఖ్యంగా డబ్ల్యూఈఎఫ్ అభివృద్ధి చేసిన 'స్ట్రాటజిక్ సైబర్‌సెక్యూరిటీ టాలెంట్ ఫ్రేమ్‌వర్క్'ను ప్రయోగాత్మకంగా అమలు చేసి, నిపుణులైన మానవ వనరులను ప్రోత్సహించాలని కోరారు.

భాగస్వాములుగా చేరండి

సెంటర్ ఫర్ ఫోర్త్ ఇండస్ట్రియల్ రెవెల్యూషన్ ఏర్పాటులో ఆంధ్రప్రదేశ్ కీలక పాత్ర పోషిస్తోందని, దీని విజయానికి భాగస్వాముల సహకారం అత్యంత కీలకమని లోకేశ్ అన్నారు. ఈ ప్రయాణంలో కేవలం ఆర్థికంగానే కాకుండా, మేధోపరంగా, కార్యనిర్వహణ పరంగా కూడా సంస్థాపక భాగస్వాములుగా చేరాలని జెరెమీని ఆహ్వానించారు. మంత్రి లోకేశ్ విజ్ఞప్తిపై జెరెమీ జుర్గెన్స్ సానుకూలంగా స్పందించారు. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో క్లీన్ ఎనర్జీ పెట్టుబడులను ప్రోత్సహించేందుకు తమ 'మొబిలైజింగ్ ఇన్వెస్ట్‌మెంట్ ఫర్ క్లిన్ ఎనర్జీ ఇన్ ఇమర్జింగ్ ఎకానమీస్ ' కార్యక్రమం ద్వారా తోడ్పాటు అందిస్తామని హామీ ఇచ్చారు. అలాగే, 'ఎనర్జీ లెర్నింగ్ ప్రోగ్రాం' ద్వారా యువతలో నైపుణ్యాలను పెంచుతామని తెలిపారు. సైబర్‌సెక్యూరిటీపై తమ సెంటర్ ప్రత్యేకంగా దృష్టి సారిస్తుందని, ఏపీ ప్రభుత్వానికి అవసరమైన సహకారం అందిస్తామని ఆయన భరోసా ఇచ్చారు.

## పేదరికం మూలంగానే రాష్ట్రంలో నక్సలైట్లు! మంత్రి సీతక్క కీలక వ్యాఖ్యలు

మొదటి పేజీ తరువాయి

మహిళలను కోటీశ్వరులను చేస్తాము అంటే కొంతమంది ఎద్దేవ చేస్తున్నారని మండిపడ్డారు. కానీ ఇప్పటికే చాలా మండల సమాఖ్యల్లో కోట్ల రూపాయల నిధులు ఉన్నాయని తెలిపారు. ప్రతి ఏడాది రూ. 20 వేల కోట్లు తగ్గకుండా మహిళా సంఘాలకు బ్యాంకింగ్ రుణాలు ఇప్పిస్తున్నామని తెలిపారు. మహిళా సంఘాలకు లోన్లు ఇచ్చేందుకు బ్యాంకులు ముందుకొస్తున్నాయన్నారు. ఎంతోమంది బడాబాబులు బ్యాంకులకు లోన్లు ఎగవేస్తుంటే.. మహిళా సంఘాలు 99 శాతం లోన్లు తిరిగి చెల్లిస్తున్నారని పేర్కొన్నారు. వేల కోట్లు కొల్లగొట్టే లలిత్ మోడీల కన్నా.. తెలంగాణ ఆడబిడ్డలు నయం అని బ్యాంకులు భావిస్తున్నాయని సెటైర్లు వేశారు.

### వైజాగ్ టూ కరేబియన్.. పైరసీతో వందల కోట్లు.. విచారణలో బయటపడ్డ సంచలనాలు?

### ఇప్ప పువ్వు లడ్డూలు ఇప్పుడు అంతర్జాతీయ స్థాయికి

కోట్ల వ్యాపారాలను మహిళా సంఘాలు ఇచ్చేందుకు మా ప్రభుత్వ నిర్ణయం తీసుకుందన్నారు. పెట్రోల్ బంకుల ఏర్పాటుతో ప్రారంభమైన మహిళా సంఘాల ప్రయాణం.. ఇప్పుడు సోలార్ ప్లాంట్ల, రైస్ మిల్లులు, గోదాములు నిర్వహించే స్థాయికి ఎదిగాయని వివరించారు. ఆదిలాబాద్‌లో ఆదివాసి బిడ్డలు తయారు చేసిన ఇప్ప పువ్వు లడ్డూలు ఇప్పుడు అంతర్జాతీయ స్థాయికి ఎదిగాయన్నారు. ఇప్ప పువ్వు లో ఎన్నో




ఔషధ గుణాలు ఉన్నాయని, అందుకే మూలుగులో ఇప్ప చెట్లు పెంచుతున్నామని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

చట్టబద్ధమైన యాప్ అని తెలుసుకున్న తర్వాతే ప్రచారం చేశా : నటుడు రానా

### ఆడబిడ్డలం మేము.. అణగదొక్కాలని చూస్తే ఆదిశక్తులమవుతాం

హైటెక్ సిటీ లో గల ఇందిర మహిళా శక్తి బజార్ తరహాలో మరిన్ని బజార్‌లు హైదరాబాద్ నల్లుమూలల ఏర్పాటు చేస్తామన్నారు. గ్రామీణ మహిళల ఉత్పత్తులకు అంతర్జాతీయ స్థాయిలో పట్టం కడుతున్నామన్నారు. లోకల్ ప్రోడక్స్‌కు గ్లోబల్ ప్రాముఖ్యతను కల్పిస్తున్నామని, మన ప్రొడక్టులకు మరింత ప్రమోషన్ కల్పిస్తామన్నారు. స్వయం సహాయక సంఘాలతోనే మహిళలకు గుర్తింపు.. ఆడ బిడ్డలం మేము.. అందర్నీ ఆదరిస్తాం.. అణగదొక్కాలని చూస్తే ఆదిశక్తులమవుతాము.. అని మంత్రి సీతక్క కీలక వ్యాఖ్యలు చేశారు.

## చిన్న పిల్లలలో నిమోనియా

# వ్యాధి పట్ల అప్రమత్తంగా వుండాలి

### డి.యం.ఎచ్.ఓ.డా.ఈ బి దేవి.




అనంతపురం, వైద్యం,**కదిలించే వార్త/ నవంబర్ 15 :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో డాక్టర్ ఇ బి దేవి డి యం ఎచ్ ఓ ఆధ్వర్యంలో" ప్రపంచ నిమోనియా దినోత్సవం " గోడ పత్రికలను విడుదల చేయడం జరిగినది, ఈ సందర్భంగా డాక్టర్ ఈ బి దేవి మాట్లాడుతూ నిమోనియా వ్యాధి రహిత సమాజాన్ని నిర్మించడమే లక్ష్యంగా ప్రపంచ నిమోనియా నివారణ మరియు అవగాహన కార్యక్రమాన్ని 12, నవంబర్,2025, నుంచి 2, ఫిబ్రవరి, 2026, కొరకు నిర్వహించడం జరుగుతుందని క్షేత్రస్థాయిలో ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎం, ఎం ఎల్ హెచ్ పి లు ఇంటింటా సర్వే జరిపి చిన్నపిల్లల యందు నిమోనియా లక్షణాలను గుర్తించి వారికి తగు చికిత్సలు అందించాలని అలాగే నిమోనియా వల్ల ఊపిరి తిత్తులలో కలుగు అనర్థాలను ముఖ్యంగా చిన్న పిల్లలలో మరి ప్రమాద కరంగా ఉంటుదని అందువల్ల చిన్న పిల్లలలో వ్యాధి లక్షణాలు ను గుర్తించిన వెంటనే దగ్గరిలోని పి ఎచ్ సి లేదా అర్బన్ హెల్త్ సెంటర్స్ డాక్టర్స్ ను కాని సంప్రదించాలని తెలిపారు . క్షేత్రస్థాయిలో వైద్య అధికారులు మరియు సూపర్వైజర్లు, పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాసరెడ్డి, డిపి ఎం ఓ, గిరిజ మనోహర్ ఏవో, డెమో నాగరాజు, హెచ్ ఇ ఇ ఒ, త్యాగరాజు, డిప్యూటీహెచ్ఈఓ గంగాధర్, కిషోర్ కుమార్, ఎన్ హెచ్ ఎం,, డి ఎస్ వి రాజు, వ్యాక్సిన్ స్టోర్ మేనేజర్ లు, పాల్గొన్నారు,

## ఆత్మకూరు గ్రామ పంచాయతీలో

# స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం

### వ్యక్తిగత పరిశుభ్రత - సమాజ పరిశుభ్రత



అనంతపురం,**కదిలించే వార్త/ నవంబర్ 15 :** ఆత్మకూరు గ్రామ పంచాయతీలో మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఆత్మకూరు పంచాయతీలోని ఎస్.డబ్ల్యు.పి.సి షెడ్ లో మొక్కలు నాటే కార్యక్రమంలో డిపిఓ నాగరాజునాయుడు, జెడ్పిసిఈఓ శివశంకర్, డ్వామా పీడీ సలీం భాష, తదితరులు పాల్గొన్నారు. ప్రతి నెల 3వ శనివారం జరిగే స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈనెల వ్యక్తిగత పరిశుభ్రత సమాజ పరిశుభ్రతపై జిల్లా అధికారులు అందరూ ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. అలాగే స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. స్కూల్ విద్యార్థులు, ప్రజలు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు మరియు మండల గ్రామ స్థాయి అధికారులు అందరూ కలిసి సభా వేదిక వరకు ర్యాలీలో పాల్గొని వ్యక్తిగత పరిశుభ్రత - సమాజ పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా నినాదించారు. హ్యాండ్ వాష్ విధానం అంటే చేతులు 5 రకాలుగా ఏవిధంగా కడుక్కోవాలి అనేది స్కూల్ విద్యార్థులు ద్వారా చేసి చూపించడం జరిగింది. అనంతరం గ్రామ పంచాయతీ వర్కర్స్ ను సత్కరించి వారికి మొక్కలు అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా డిపిఓ నాగరాజునాయుడు, జెడ్పిసిఈఓ శివశంకర్ మాట్లాడుతూ ప్రతి నెల 3వ శనివారం జరిగే స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈనెల వ్యక్తిగత పరిశుభ్రత, సమాజ పరిశుభ్రత అనే థీమ్ తో అవగాహన కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ, డిప్యూటీ ఎంపిడిఓ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, మండల ప్రజా ప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శి, గ్రామ పంచాయతీ సర్పంచ్‌లతో కలిసి పాల్గొన్నారు.




## ఆరోగ్య కేంద్రాల్లో పరిసరాల పరిశుభ్రత పాటించాలి"

### డి యం హెచ్ ఓ డాక్టర్ .ఈ .బి .దేవి



అనంతపురం, వైద్యం**కదిలించే వార్త/ నవంబర్ 15 :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ జిల్లా కార్యాలయం ఆవరణం నందు స్వచ్ఛ ఆంధ్ర "కార్యక్రమాన్ని వైద్య ఆరోగ్యశాఖ జిల్లా అధికారి డాక్టర్ ఈ బి దేవి తమ కార్యాలయ సిబ్బందితో కలిసి కార్యాలయం ఆవరణం ప్రాంతాన్ని శుభ్రపరచడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అలాగే ఆసుపత్రి ఆవరణం లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని కూడా చేపట్టాలని సూచించారు ప్రతి ఒక్కరికి వారు నివసించే ప్రాంతంలో మరియు వారు పనిచేసే ప్రాంతంలో పరిసరాల పరిశుభ్రత ఎంతో ముఖ్యమని పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండడానికి అవకాశం ఉంటుందని, ఆరోగ్యమే మహాభాగ్యమని కావున ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియపరిచారు, అలాగే స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో బాధ్యతగా పాల్గొంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ పరిపాలన అధికారి గిరిజ మనోహర్ రావు, , డాక్టర్ శ్రీనివాస రెడ్డి,మలేరియా అధికారి ఓబులు , డెమో నాగరాజు,హెచ్ ఈ ఈ ఓ త్యాగరాజు,ఆరోగ్య బోధన అధికారి గంగాధర్ ,బలరాంరెడ్డి,ఎన్ హెచ్ ఎం కిషోర్ ,సురేష్ ,ఇతర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రివర్యులు

# పీయూష్ గోయల్ కి ఘన స్వాగతం..







పుట్టపర్తి, **కదిలించే వార్త/ నవంబర్ 15 :** భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతోత్సవాలలో పాల్గొనేందుకు శనివారం గౌరవ కేంద్ర వాణిజ్య మరియు పరిశ్రమల శాఖ మంత్రివర్యులు పీయూష్ గోయల్ శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి విమానాశ్రయానికి విచ్చేశారు. పుట్టపర్తి విమానాశ్రయంలో కేంద్ర మంత్రివర్యులు శ్రీ పీయూష్ గోయల్ కి జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్, జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ప్రముఖ బిజెపి నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, ఆర్డీఓ సువర్ణ, అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రశాంతి నిలయంలోని శాంతిభవన్ కు కేంద్ర మంత్రివర్యులు చేరుకున్నారు. శాంతి భవన్ వద్ద ట్రస్ట్ సభ్యులు ఆర్జే రత్నాకర్, ఇతరులు.. కేంద్ర మంత్రివర్యులకు ఆత్మీయ స్వాగతం పలికారు. కొద్దిసేపు విశ్రాంతి అనంతరం భగవాన్ శ్రీ సత్య సాయి బాబా మహా సమాధి దర్శనం నిమిత్తం సాయి కుల్వంత్ హాలుకు బయలుదేరి వెళ్లారు.

# 6నెలల్లో కుక్కల సమస్యకు పరిష్కారం.. ఎమ్మెల్యే దగ్గుపాటి

డంపింగ్ యార్డు వద్ద ఉన్న అనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ప్రారంభం

అక్రమాలకు తావులేకుండా ప్రతి కుక్క వివరాలు కంప్యూటర్లో నిక్షిప్తం

గతంలో కుక్కల ఆపరేషన్ పేరుతో 60లక్షలు కాజేయాలని చూశారన్న ఎమ్మెల్యే

కుక్కలు, పశువుల బెడద లేకుండా చేస్తాం.. ఎమ్మెల్యే దగ్గుపాటి



అనంతపురం, **కదిలించే వార్త/ నవంబర్ 15 :** వచ్చే ఆరు నెలల్లో వీధి కుక్కల సమస్యకు పరిష్కారం చూపిస్తామని.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఇవాళ డంపింగ్ యార్డ్ వద్ద అనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్(ఏబీసీ) ను ఆయన ప్రారంభించారు.



ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలస్వామితో పాటు మున్సిపల్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఏబీసీ సెంటర్ లో ఎలాంటి సౌకర్యాలు ఉన్నాయి, ఆపరేషన్లు ఎలా నిర్వహిస్తారు, కుక్కలకు అందించే ఆహారం వంటి వాటిని ఎమ్మెల్యే పరిశీలించారు. ఏజెన్సీ సిబ్బందితో మాట్లాడి అన్ని వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కుక్కలకు ఆపరేషన్ పేరుతో 60 లక్షల కాజేయాలని చూసారన్నారు. 4700 కుక్కలకు ఆపరేషన్లు చేసినట్లుగా కేవలం రికార్డుల్లో మాత్రమే చూపారన్నారు. కానీ క్షేత్రస్థాయిలో ఎక్కడా కుక్కలకు ఆపరేషన్లు చేసింది లేదన్నారు. అందుకే తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ బిల్లులు ఆపమన్నారు. కేవలం 15 లక్షలు మాత్రమే చెల్లించినట్లు తెలిపారు. ఇప్పుడు కొత్తగా హర్యానాకు సంబంధించిన ఏజెన్సీకి ఈ బాధ్యతల అప్పజెప్పినట్లు చెప్పారు. సుప్రీంకోర్టు నిబంధనల ప్రకారం ఈ ఏబిసి సెంటర్ నడుస్తుందన్నారు. ప్రతి డివిజన్లో కుక్కలను 100% పట్టుకొని ఆపరేషన్లు చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. గతంలో లాగా అక్రమాలకు తావు ఉండదన్నారు. ఒక కుక్కని పట్టుకున్న తర్వాత ఎక్కడ పట్టుకున్నారు, ఎవరు పట్టుకున్నారు, ఏ సమయంలో పట్టుకున్నారు, ఆపరేషన్ ఎవరు చేశారు, ఆపరేషన్ తర్వాత అందించిన ఆహారం ఇలాంటి అనేక అంశాలు కంప్యూటర్లో నిక్షిప్తమై ఉంటాయన్నారు. కుక్కకు ఆపరేషన్ తర్వాత చెవికి ఒక ట్యాగ్



కూడా ఏర్పాటు చేస్తారన్నారు. నగరంలో మొత్తం 6వేల వరకు కుక్కలు ఉన్నట్లు చెప్పారు. వీటన్నింటికీ ఆరు నెలల లోపు ఆపరేషన్లు చేస్తామన్నారు. నగరంలో ఆవులు, కుక్కల సమస్య లేకుండా చూస్తామన్నారు. మున్సిపల్ కమిషనర్ బాలస్వామి మాట్లాడుతూ ఏడాది క్రితం జరిగిన సర్వే నగరంలో 4979 కుక్కలు ఉన్నట్లు చెప్పారు. వీటి సంఖ్య ఇంకా పెరిగి ఉండొచ్చన్నారు. ఇప్పుడు తాజాగా అన్ని నిబంధనల ప్రకారం ఏబిసి సెంటర్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఒకటవ డివిజన్ నుంచి ప్రారంభించి మొత్తం 50 డివిజన్లలో 100% పూర్తయ్యేలా చూస్తామన్నారు. ఇక్కడున్న సౌకర్యాలను జిల్లా కలెక్టర్ పరిశీలించిన తర్వాత జిల్లాలోని మిగిలిన మున్సిపాలిటీలకు సంబంధించిన కుక్కలకు కూడా ఇక్కడే ఆపరేషన్లు చేస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ పావని, కార్పొరేటర్లు జనబలం బాబా, బాలాంజనేయులు, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, తెలుగుమహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, టిడిపి నాయకులు డాక్టర్ హరి, నెట్టెం బాలకృష్ణ, ఓంకార్ రెడ్డి, ఇస్మాయిల్, శోభ, అయేషా, టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అవినీతిలో కూరుకుపోయిన వైసీపీ నాయకులకు ఘాటు హెచ్చరిక

### జనసేన నేత సుంకర శ్రీనివాస్

కడప **కదిలించే వార్త/ నవంబర్ 15 :** కడప జిల్లా ఫారెస్ట్ ఆఫీస్ వద్ద ఉమ్మడి కడప జిల్లా జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్యమైన మీడియా సమావేశంలో జనసేన పార్టీ ఉమ్మడి కడప జిల్లా కోఆర్డినేటర్ కడప అసెంబ్లీ ఇంచార్జ్ సుంకర శ్రీనివాస్ వైసీపీ నేతల ప్రవర్తనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఘాటుగా హెచ్చరించారు. ఈ సమావేశంలో సుంకర శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మా పార్టీ అధ్యక్షుడు కొణిదెల పవన్ కళ్యాణ్ పై నిరాధార ఆరోపణలు చేస్తూ మాట్లాడుతున్న వైసీపీ ముఖ్య నేత పెదిరెడ్డి రామచంద్ర రెడ్డి ఆయన కుమారుడు మిథున్ రెడ్డి తమ నాయకుడిని విమర్శించడానికి తగిన అర్హత, నైతికత, ప్రజా విశ్వసనీయత ఏవీ లేనివారని స్పష్టం చేశారు. అటవీ రాజ్యాన్ని స్వంత ఆస్తిలా దోచుకున్న చరిత్ర ఉన్న పెదిరెడ్డి రామచంద్ర రెడ్డికి, లిక్కర్ స్కామ్‌లో జైలు శిక్ష అనుభవించి వచ్చిన మిథున్ రెడ్డికి ప్రజలకు మంచి చేస్తునా మా నాయకుడిపై విమర్శ చేసే హక్కు లేదని ఆయన హెచ్చరించారు. అలాగే అటవీ సంపదను దుర్వినియోగం చేస్తూ అధికారం కోసం అడవుల్లో అనధికార నిర్మాణాలు నిర్మించుకున్న వారు మా నాయకుడి గురించి నిందలు వేయడం ప్రజాస్వామ్యానికి అవమానమని శ్రీనివాస్ పేర్కొన్నారు. ఎన్నో భూ కబ్జాల కేసుల్లో ఇరుక్కుపోయి, ఆధారాలు బయటపడుతాయనే భయంతో ప్రభుత్వ కార్యాలయాలను తగలబెట్టిన చరిత్ర వీరికి ఉందని గుర్తు చేశారు, త్వరలో పాపాల పెదిరెడ్డి రామచంద్ర రెడ్డి జైలు గోడల మధ్య గడిపే రోజులు దూరంలో లేవని స్పష్టమైన హెచ్చరిక కూడా జారీ చేశారు. రాష్ట్ర అటవీ శాఖ మంత్రి గా పవన్ కళ్యాణ్ ఇటువంటి వ్యక్తులకు తగిన శిక్ష విధించడంలో వెనుకడుగు వేయరని తెలిపారు.వైసీపీ నాయకులు పవన్ కళ్యాణ్ విలాసవంతమైన ప్రయాణాలు చేస్తున్నారని విమర్శించడం హాస్యాస్పదమని, తన శ్రమతో సంపాదించిన డబ్బుతో, ప్రజలకు




భారంగా కాకుండా బాధ్యతాయుతంగా ప్రతి పని నిర్వహించే నాయకుడు పవన్ కళ్యాణ్ నని ఆయన స్పష్టం చేశారు. ప్రజల కష్టాలను అర్థం చేసుకొని అభివృద్ధి కోసం పని చేసే నేతను విమర్శించేందుకు అవినీతిలో మునిగిపోయిన వైసీపీ నాయకులకు ఎలాంటి హక్కు లేదని అన్నారు. అలానే కడప వైసీపీ నాయకుడు అంజాద్ భాషపై కూడా శ్రీనివాస్ తీవ్రంగా స్పందించారు. అంజాద్ భాష కొన్నిసార్లు పవన్ కళ్యాణ్ ని ప్రశ్నించలేదని తప్పుడు ప్రచారం చేస్తూ మాట్లాడుతున్నాడని, కడపలో బార్బర్ షాపులు మరియు రెడీమేడ్ దుకాణాల ప్రారంభోత్సవాలకు వెళ్లే స్థాయిలో ఉన్న వ్యక్తివి నువ్వు అని, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి గురించి మాట్లాడే హక్కు, స్థాయి నీకు లేదని తీవ్రంగా ఎద్దేవా చేశారు. అవసరం వచ్చినప్పుడు ఎవరినైనా ప్రశ్నించగల ధైర్యం, నైతిక బలం పవన్ కళ్యాణ్ కే ఉన్నదని ఆయన స్పష్టం చేశారు.అదేవిధంగా కడప వైసీపీకి చెందిన సురేష్ బాబు, ఎంపీ అవినాష్ రెడ్డిలను కూడా అవినీతిలో మునిగిపోయిన, ఆర్థిక అవినీతి ఉగ్రవాది జగన్ రెడ్డి వర్గానికి చెందిన వ్యక్తులుగా అభివర్ణిస్తూ, ప్రజల నిధులను దోచుకునే వ్యవస్థలో భాగస్వామ్యులైన వీరికి రాష్ట్ర అభివృద్ధి కోసం పనిచేసే నాయకుడిపై వ్యాఖ్యానించే అర్హత లేదని హెచ్చరించారు. అక్రమాలు, అవినీతి, దోపిడీ రాజకీయాలకు జనసేన పార్టీ కఠినంగా ఎదురుతిరుగుతుందని, ఈ పోరాటంలో వెనుకడుగు ఉండదని తెలిపారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర ప్రచార కమిటీ కోఆర్డినేటర్ పత్తి విశ్వనాథ్, నగర అధ్యక్షుడు బోరెడ్డి నాగేంద్ర, సీనియర్ నాయకులు పంద్ర రంజిత్, తుంగ రమణయ్య, మాలే శివ, కమలాపురం వేణుగోపాల్ రెడ్డి, చార్లెస్, జీటి కుమార్, వెంకటేశ్, రాజకీయ కార్యదర్శి ఫ్రాన్సిస్ ఆలీ తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా... ' వ్యక్తిగత, సమాజ పరిశుభ్రత' పై విద్యార్థులకు

# జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ మార్గనిర్దేశం

### శనివారం జగరాజుపల్లి కేజీబీవీలో విద్యార్థులకు"వాష్ అండ్ క్విట్ ప్రాక్టికల్ డెమో






పుట్టపర్తి,**కదిలించే వార్త/ నవంబర్ 15 :** ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్ర %-% స్వర్ణాంధ్ర కార్యక్రమాలలో భాగంగా.. వ్యక్తిగత పరిశుభ్రత మరియు సమాజ పరిశుభ్రతపై అవగాహన కల్పించేందుకు శనివారం శ్రీ సత్యసాయి పుట్టపర్తి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ పుట్టపర్తి మండలం జగరాజుపల్లి గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి అక్కడ నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్... పాఠశాల పరిసరాలను పరిశీలించి, జరుగుతున్న శుభ్రత పనుల వివరాలు తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థుల హాస్టళ్లను సందర్శించి, వారు ఉపయోగించే బెడ్స్, దుప్పట్లు, గదుల పరిశుభ్రత సక్రమంగా ఉందా లేదా అంటూ వార్డెన్‌ను అడిగి సమీక్షించారు. వసతి గృహాల పరిశుభ్రత విద్యార్థుల ఆరోగ్యానికి అత్యంత కీలకమని సూచించారు అనంతరం విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ%ౌ%"చేతులను శుభ్రంగా ఉంచుకోవడం, గోళ్లు కత్తిరించుకోవడం, టాయిలెట్ ఉపయోగించిన తర్వాత చేతులు సరిగా కడుక్కోవడం తప్పనిసరి"అని చెప్పారు. కలెక్టర్ సూచనల మేరకు విద్యార్థుల అవగాహన కోసం"వాష్ అండ్ క్విట్"చేతుల పరిశుభ్రత డెమన్‌స్ట్రేషన్‌ను ప్రాక్టికల్‌గా నిర్వహించారు. వ్యక్తిగత పరిశుభ్రతలో ఇది కీలకమైన అంశమని, ప్రతి విద్యార్థి దీనిని నిత్యం పాటించాలని కలెక్టర్ సూచించారు. అలాగే ఎవరూ బహిరంగ మలవిసర్జన చేయకుండా చూడాలి. పరిశుభ్రమైన సమాజం నిర్మించడం ప్రతి పౌరుడి బాధ్యత" అని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి సమత, డీఈఓ కిష్టప్ప, ఎంఈవో, కేజీబీవీ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులుపాల్గొన్నారు.

## కౌలు రైతులకు గుర్తింపు

# కార్డులు ఇవ్వకపోతే ఆందోళనకు సిద్ధం

### కడప జిల్లా కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వై.వి. సుదర్శన్ రెడ్డి



కడప **కదిలించే వార్త/ నవంబర్ 15 :** పలుమార్లు ఎమ్మార్వో ఆఫీసర్లకు వినతి పత్రాలు సమర్పించినా కూడా కౌలు రైతులకు గుర్తింపు కార్డులు జారీ చేయడం లేదని కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వై. వి. సుదర్శన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఈ సందర్భంగా స్థానిక కొండాపురంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కౌలు రైతులకు వీలైనంత త్వరగా గుర్తింపు కార్డులు జారీ చేయకపోతే త్వరలో భారీ ఎత్తున ఉద్యమానికి సన్నద్ధమవుతామని ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం కౌలు రైతుల పట్ల చిన్నచూపు చూస్తుందని కౌలు రైతులకు కౌలు గుర్తింపు కార్డు లేకపోవడం వలన సర్కార్ నుంచి అందవలసినటువంటి సహాయ సహకారాలు ఏమీ అందక కౌలు రైతులు దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారని ఆయన వివరించారు. కడప జిల్లా వ్యాప్తంగా అలాగే రాష్ట్రవ్యాప్తంగా కౌలు రైతులకు గుర్తింపు కార్డులు వీలైనంత త్వరగా మంజూరు చేయాలని లేకపోతే అనుకున్నట్టుగానే పెద్ద ఎత్తున జిల్లాల వ్యాప్తంగా నిరసన ఆందోళనలు చేపడతామని ఆయన తెలియజేశారు.

## వడ్డెర సంక్షేమ సంఘం నూతన కార్యాలయం ప్రారంభం



కడప**కదిలించే వార్త/ నవంబర్ 15 :** కడప జిల్లా వడ్డెర సంక్షేమ సంఘము నూతన కార్యాలయం ఏర్పాటు కడప జిల్లా వడ్డెర సంక్షేమ సంగం ఆధ్వర్యంలో నూతన కార్యాలయము ఏర్పాటు చేయడము జరిగినది. ఈ ప్రారంభత్సవంలో జిల్లా గౌరవద్యక్షులు ఓర్సు బాలకొండయ్య, జిల్లా అధ్యక్షులు చంద్రగిరి నారాయన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాయచోటి వెంకటసుబ్బయ్య హాజరయ్యారు. వడ్డెర సంఘం ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఇరగడింఢ్ల హరి, జిల్లా యూత్ ప్రెసిడెంటుగా నంద్యాల నాగరాజు,జిల్లా ఉపాధ్యక్షుడు దేరంగుల సుబ్బారాయుడు ఎరగడింగ్ల గురుప్రసాద్, చల్ల మధు మంజుల రామకృష్ణ,యు. ప్రభు, గోగుల కృష్ణ బత్తల భాస్కర్, మంజుల సుబ్బారాయుడు, దేరంగుల వెంకటసుబ్బయ్య, కమలాపురం కమిటీ ఇడగొట్టు శివ, వల్లెపు లక్షినారాయణ బత్తల శివ గండి ఆంజనేయులు, గంప శ్రీనివాసులు, బత్తల లక్ష్మీపతి లు నూతన కార్యాలయానికి వచ్చిన వడ్డెర్లందరికి పేరుపేరున కడప జిల్లా వడ్డెర సంక్షేమ సంఘం ధన్యవాదాలు తెలిపారు.

## ఏబీసీడబ్ల్యుఓ జ్యోతి, కృష్ణయ్య ల అవినీతి అక్రమాలపై

## జరిగిన విచారణ వివరాలు వెల్లడించి సస్పెండ్ చేయాలి.

### ఎఐఎస్బి పీఎస్యు విద్యార్థి సంఘాల డిమాండ్..




కడప **కదిలించే వార్త/ నవంబర్ 15 :** వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖలో డిబిసిడబ్ల్యుఓ గా పనిచేస్తున్న జ్యోతి, కృష్ణయాలపై వచ్చిన అవినీతి ఆరోపణలపై జరిపిన విచారణ వివరాలు వెల్లడించి వారిని సస్పెండ్ చేయాలనీ ఆల్ ఇండియా స్టూడెంట్ బ్లాక్ జిల్లా కన్వీనర్ రాజేంద్ర, పిఎస్యు విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి గోపి బీసీ సంక్షేమ శాఖ డైరెక్టర్ను మీడియా ద్వారా కొరారు. కడప నగరంలోని ఆర్ ఎస్ పి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా నాలుగు సంవత్సరాలుగా కడప జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖలో పనిచేస్తున్న అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ జ్యోతి,కృష్ణయ్య జిల్లా అవినీతి అక్రమాలపై విద్యార్థి, సంఘాల ఆధ్వర్యంలో ఆధారాలతో ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ రాష్ట్ర డైరెక్టర్ మల్లికార్జున కి ఫిర్యాదుఫిర్యాదు చేరడం జరిగిందని తెలిపారు. విద్యార్థి యువజన ప్రయాస సంఘాల ఫిర్యాదు మేరకు అక్టోబర్ 24,25 వ తారీఖున వెనుకబడిన తర్వాత సంక్షేమ శాఖ జెడి చిన్నబాబును విచారణ అధికారిగా నియమించి జిల్లాలో రెండు రోజులు పాటు జిల్లాలోని వార్డెన్లను విద్యార్థి యువజన ప్రజా సంఘాల నాయకులతో పాటు జిల్లాలోని వార్డెన్లతో వేరువేరుగా విచారణ చేసి వారిద్వారా పిర్యాదులు స్వీకరించడం జరిగిన విషయం అందరికీ తెలిసిందే అన్నారు. అవినీతి అక్రమాలకు పాల్పడిన వారిపై జరిగిన విచారణ వివరాలు వెల్లడించి అవినీతి అక్రమాలకు పాల్పడిన వారిని ప్రభుత్వానికి సరెండర్ చేసి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. విచారణ జరిగి 20 రోజులు అవుతున్న వివరాలు వెల్లడించకుండా బాధ్యులపై చర్యలు తీసుకోపో కుండా ఉండాడానికి రాష్ట్ర స్థాయి అధికారులను సైతం అక్రమంగా సంపాదించినా డబ్బులతో కోనేందుకు ఏబీసీడబ్ల్యుఓ లు ప్రయత్నాలు చేస్తున్నట్లు ప్రచారం జరిగితుందని పేర్కొన్నారు. ఆలస్యం జరిగితే వాస్తవాలు తారుమారు అయ్యే అవకాశం ఉన్నందున డైరెక్టర్ మల్లికార్జున స్పందించి అవినీతి అక్రమాల కు పాల్పడిన వారిని సస్పెండ్ చేసి ప్రభుత్వానికి సరైన చేయాలని కోరారు.

## వ్యక్తిగత మరియు సమాజ పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాలు




పులివెందుల అర్బన్ **కదిలించే వార్త/ నవంబర్ 15:** పులివెందులలోనున్న ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాల వారు "స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా "వ్యక్తిగత మరియు సమాజ పరిశుభ్రత" అనే అంశం మీద అవగాహన ర్యాలీ ప్రచార కార్యక్రమం బ్రాహ్మణపల్లె లో 15 నవంబరు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు మాట్లాడుతూ ప్రతినెల మూడవ శనివారం ఈ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం కళాశాల తరపున నిర్వహిస్తున్నామని తెలిపి, వ్యక్తిగత పరిశుభ్రతతోనే మంచి ఆరోగ్యం అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ చేతులు శుభ్రంగా కడగాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఎటువంటి వ్యాధులు బారిన పడకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని వివరించారు. చెట్లు నాటడం వలన, పరిసరాలు పరిశుభ్రత పాటించటం, చెత్తను చెత్తబుట్ట లోనే వేయటం వలన అనారోగ్య సమస్యల నుంచి దూరంగా ఉండొచ్చని బ్రాహ్మణపల్లె గ్రామస్తులకు కళాశాల ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు అవగాహన ర్యాలీతో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ కళాశాల ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల జాతీయ సేవా పథకం కార్యక్రమ అధికారులు డాక్టర్ జయమ్మ, ఇంజినీర్ నజ్మా, అధ్యాపకులు డాక్టర్ సాయి శ్రీనివాస్, ఎన్.వి సుబ్బారెడ్డి, కళాశాల ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు పాల్గొన్నారు.

## రైతులను మోసం చేసిన కేసులో ముద్దాయి ప్రవీణ్ కుమార్ రెడ్డి అరెస్ట్

### లక్ష పదివేల రూపాయలు నగదు మరియు మొబైల్ ఫోన్ సాధ్యం



పులివెందుల అర్బన్ **కదిలించే వార్త/ నవంబర్ 15:** సింహాద్రిపురం మండలం అంకాలమ్మ గూడూరు సచివాలయం నందు రైతాంగాన్ని మోసం చేసిన సంఘటనకు సంబంధించి నిందితుడిని అదుపులోకి తీసుకొని 1,10,000 నగదు మరియు మొబైల్ ఫోను స్వాధీనం చేసుకోవడం జరిగిందని పులివెందుల డిఎస్పి మురళి నాయక్ పేర్కొన్నారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డి.ఎస్.పి మాట్లాడుతూ పులివెందుల టౌన్ లోని కడప రోడ్ లో గల చందమామ డాబా దగ్గర 14.11.2025 వ సాయంత్రం 6 గంటలకు అరెస్టు చేసి అతని వద్ద నుండి పింఛన్ కు సంబంధించి 60 వేల రూపాయలు డబ్బులు మరియు రైతులు నుంచి విత్తనాలకు మరియు ఎరువులకు వసూలు చేసిన 50 వేల రూపాయలు డబ్బును మరియు అతను ఆన్లైన్ గేమ్ కోసం ఉపయోగించిన ఒక మొబైల్ ఫోన్ సీజ్ చేయడమైనదని, అంకాలమ్మ గూడూరు సచివాలయం లో పనిచేసే ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆగస్టు నెలలో బదిలీపై ఇక్కడికి వచ్చి విధి నిర్వహణలో భాగంగా వృద్ధాప్య, వితంతు ఫించన్ పంచకుండా %=o% 625000/- డబ్బును తన స్వంత ప్రయోజనాలకు వాడుకున్నట్లు, రైతుల వద్ద నుండి సబ్సిడీ విత్తనాలకు %=o%.10,74,720/- ప్రభుత్వ ఖాతాలోకి జమ చేయవలసి ఉంది అయితే మరియు ఎరువులకు %=o%.7,27,835.35/-డబ్బులు వసూలు చేసి సదరు వసూలు చేసిన డబ్బులను వెరసి మొత్తం %=o%. 18,02,555.35 రూపాయలను ప్రభుత్వ ఖాతాలోకి జమ చేయవలసి ఉంది అయితే సదురు డబ్బును మరియు %=o%. 6,25,000/- ఫించను డబ్బులను దుర్వినియోగం చేశాడని దీనికి సంబంధించి కేసు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ వెంకటరమణ మరియు సింహాద్రిపురం ఎస్సై రవికుమార్ పాల్గొన్నారు.

## స్పీకర్ అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యలు ఆంధ్రప్రదేశ్ కు సిగ్గుచేటు.

### విశాఖపట్నం బీచ్ లో లిక్కర్ కాంట్రాక్టు ఏ.పీ అసెంబ్లీ స్పీకర్ కు ఇవ్వాలి

### వైసీపీ రాష్ట్ర ఎస్ఈసి సభ్యుడు సాయినాథ శర్మ



కమలాపురం, **కదిలించే వార్త/ నవంబర్ 15:** ఆంధ్రప్రదేశ్ లో అమలులో ఉన్న చట్టాలను తుంగలోకి తొక్కి విశాఖ బీచ్ లో పెగ్గులు వేసే సంస్కృతి రావాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యానించడం యావత్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సిగ్గుచేటని వైసీపీ రాష్ట్ర ఎస్ .ఈ .సి భ్యుడు కాశీ భట్ల సత్య సాయినాథ్ శర్మ ఏపీ అసెంబ్లీ స్పీకర్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కమలాపురంలో శనివారం సాయంత్రం ఆయన మీడియాతో మాట్లాడారు. గోవా బీచ్ లాగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న చట్టబద్ధమైన నిబంధనలను తుంగలోకి తొక్కి విశాఖ బీచ్ ను గోవా లాగా మార్పు చేయాలని చట్టాలను తయారు చేసే అసెంబ్లీ స్పీకర్ స్థానం లో ఉండి అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యానించడం ఎంతవరకు సబబు అని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో పరిపాలన సజావుగా చేయాల్సింది పోయి, క్యాసినో కల్చర్ ను లిక్కర్ ను విశాఖ లో పర్యాటకుల కోసం అభివృద్ధి చేయాలని అయ్యన్నపాత్రుడు పేర్కొనడం స్పీకర్ స్థాయికి తగదని ఆయన దుయ్యబట్టారు. విశాఖ బీచ్ లో లిక్కర్ కాంట్రాక్ట్, క్యాసినో కాంట్రాక్ట్ స్పీకర్ అయ్యన్నపాత్రుడుకు ఇస్తే ఆయన తన ఆలోచన ల ద్వారా బాగా నిర్వహిస్తారని ఎద్దేవా చేశారు. దేశంలో ఒరిస్సా నుంచి ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాలకు సముద్ర తీరం బీచ్లు విస్తారంగా ఉన్నాయన్నారు. కానీ మన స్పీకర్ వ్యాఖ్యానించినట్లు ఇతర రాష్ట్రాల్లో ఎవరు కూడా వాళ్ల రాష్ట్ర స్థాయిని దిగజార్చే విధంగా మాట్లాడలేదన్నారు. ఏడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి మంత్రిగా అనుభవం సాధించిన అయ్యన్నపాత్రుడు వృద్ధాప్యంలో ఇటువంటి దుర్బుద్ధి ఎందుకు పుట్టిందో అర్థం కావడం లేదన్నారు. సాంప్రదాయాలకు సనాతన ధర్మానికి మన దేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అగ్రగామీగా నిలుస్తోందన్న విషయం అయ్యన్నపాత్రుడు మర్చిపోయినట్లు ఉందన్నారు. ఒకరోజు గోవాకు పోయి రాగానే అయ్యన్నపాత్రుడు ఆంధ్రప్రదేశ్ లోని విశాఖ బీచ్ ను గోవా లాగా మార్చాలని, రాష్ట్రంలో లిక్కర్ పేకాట క్యాసినో విషయంలో ఉన్న నిబంధనలను సరళీకృతం చేయాలని పేర్కొనడం గమనిస్తుంటే కూటమి ప్రభుత్వములోని నాయకులు పాలనపట్ల ఎంత శ్రద్ధ వహిస్తున్నారో ప్రజలు అర్థం చేసుకుంటున్నారన్నారు. అయ్యన్నపాత్రుడు మాట్లాడిన మాటల ను రాష్ట్ర ప్రజలందరూ గమనించి ఆయనను హేళనగా చూస్తున్నారన్నారు. రాబోయే అసెంబ్లీ సమావేశాలలో అయ్యన్నపాత్రుడు సర్వ చూపి రాష్ట్రంలో జూదం బహిరంగ ప్రదేశాల్లో మధ్య నిషేధం వంటి విషయాల్లో ఉన్న నిబంధనను తొలగించడానికి చట్టం తెచ్చి కూటమి ప్రభుత్వాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలని ఆయన హేళనగా పేర్కొన్నారు. రాష్ట్రంలో పరిపాలన గాడిద తప్పి ఎవరి ప్రయోజనాల కోసం వారు తప్పిస్తున్న విషయం అయ్యన్నపాత్రుడు మాట్లాడిన మాటలు ద్వారా అర్థమవుతోందన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం లోని పెద్దలు ఇటువంటి అభ్యంతరకరమైన వ్యాఖ్యలను ఖండించి ఆంధ్రప్రదేశ్ పరువు ప్రతిష్టలు కాపాడే విధంగా తమ అనుచర వర్గ నాయకులకు తగిన సూచనలు సలహాలు ఇవ్వాలని ఆయన కోరారు .

## ప్రశాంతి నిలయం దర్శించిన భారత గౌరవ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయి



పుట్టపర్తి **కదిలించే వార్త/ నవంబర్ 15:** భారత ప్రధాన న్యాయమూర్తి గౌరవనీయులు శ్రీ జస్టిస్ బి.ఆర్. గవాయి ఈరోజు మధ్యాహ్నం ప్రశాంతినిలయాన్ని సందర్శించారు. శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ శ్రీ ఆర్.జే. రత్నాకర్ ఆయనను సాదరంగా ఆహ్వానించి స్వాగతం పలికారు. జస్టిస్ గవాయి భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి మహాసమాధి వద్ద భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు అందించి, 'అఖండ శాంతి నిలయం' అయిన ప్రశాంతినిలయం ప్రసాదించే పవిత్రత, శాంతి, ఆధ్యాత్మిక వాతావరణాన్ని ఆస్వాదించారు.

## చేనేత స్టాల్ ను సందర్శించిన రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖామాత్యులు ఎస్.సవితమ్మ.






విశాఖపట్నంకదిలించే వార్త/ నవంబర్ 15: విశాఖలో జరిగిన సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ లో భాగంగా ఏర్పాటు చేసిన చేనేత స్టాల్ ను సందర్శించిన రెండో రోజు శనివారం సందర్శించిన రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖామాత్యులు ఎస్.సవితమ్మ. చేనేత వస్త్రాల తయారీ, చేనేతల ప్రతిభ గురించి ఇన్వెస్టర్లకు వివరించిన మంత్రి సవిత. మంత్రి సవితమ్మతో భేటీ అయిన ఎమ్మెల్సీ చిరంజీవులు, 20 పాయింట్ల ప్రోగ్రామ్ చైర్మన్ లంకా దినకర్..

## కార్తీక వనభోజన మహోత్సవంలో సందడిగా గడిపిన పరిటాల సునీత

### పండమేరు వెంకటరమణ స్వామి దేవస్థానం వద్ద కార్తీక వనభోజన మహోత్సవం

### పెద్ద ఎత్తున పాల్గొన్న అధికారులు, ప్రజలు, టీడీపీ నాయకులు

### ఉసిరి మొక్క నాటి పూజలు చేసిన ఎమ్మెల్యే పరిటాల సునీత

### మన సంస్కృతి సాంప్రదాయలను మరవకూడదన్న ఎమ్మెల్యే సునీత

రాప్తాడు నియోజకవర్గం, **కదిలించే వార్త/ నవంబర్ 15:** నేటి ఆధునిక కాలంలో మన సంస్కృతి సాంప్రదాయాలు, పండుగలను మరువకూడదని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు మండల అధికారుల ఆధ్వర్యంలో పండమేరు వెంకటరమణ స్వామి దేవస్థానం వద్ద జరిగిన కార్తీక వనభోజన మహోత్సవం సందడి వాతావరణంలో సాగింది. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతతో పాటు స్పెషల్ ఆఫీసర్ రామ్మోహన్ రావు, ఎంపిడిఓ విజయలక్ష్మి, ఎమ్మార్వో విజయ కుమారి ఇతర ప్రభుత్వ అధికారులు, స్థానిక ప్రజలు, టీడీపీ నాయకులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యే సునీత అధికారులు, మార్కెట్ యార్డు సభ్యులు, మహిళలతో కలిసి ఉసిరి చెట్టు నాటి పూజలు నిర్వహించారు. అనంతరం






అధికారులు, నాయకులు, మహిళలతో కలసి ఎలాంటి తారతమ్యాలు లేకుండా ఆటల పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో గెలుపొందిన వారికి ఎమ్మెల్యే సునీత బహుమతులు అందజేశారు. అధికారులు, వంట వారితో కలసి వంటల తయారీలో పాల్గొన్నారు.





అతర్వాత అంతా కలిసి సామూహిక వన భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ చాలా మంది నేటి ఆధునిక కాలంలో మన సాంప్రదాయాలను, సంస్కృతిని విస్మరిస్తున్నారన్నారు. అసలు కార్తీక మాసంలో ఇలాంటి వన మహోత్సవాలు నిర్వహిస్తారని చాలా మంది నేటి తరం వారికి తెలియదన్నారు. అధికారులు ఇలాంటి వాటిని గుర్తు చేస్తూ ఈకార్యక్రమాన్ని నిర్వహించారని.. వారిని ప్రత్యేకంగా అభినందించాలన్నారు. ఇలాంటి కార్యక్రమాల వలన గ్రామాల్లో ఐక్యత ఏర్పడుతుందన్నారు. మనకున్న ఇబ్బందలన్నీ మర్చిపోతే.. అంతా ఒక చోట చేరి వన భోజనం చేస్తే మానసిక సంతోషం ఏర్పడుతుందన్నారు. కార్యక్రమంలో చివరిలో ఎమ్మెల్యే పరిటాల సునీతను ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు.

## గౌరవ భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ శ్రీ బి.రామకృష్ణ గవై కి ఘన స్వాగతం..





పుట్టపర్తి, **కదిలించే వార్త/ నవంబర్ 15:** భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతోత్సవాలలో పాల్గొనేందుకు గౌరవ భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.రామకృష్ణ గవై శనివారం శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి విమానాశ్రయానికి విచ్చేశారు. పుట్టపర్తి విమానాశ్రయంలో గౌరవ భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ శ్రీ బి.రామకృష్ణ గవై కి అనంతపురం జిల్లా జడ్జి ఈ.భీమారావు, జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్, జాయింట్ కలెక్టర్ ఎం.మౌర్య భరద్వాజ్, జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి ఆత్మీయ ఘన స్వాగతం పలికారు. అనంతరం గౌరవ భారత ప్రధాని న్యాయమూర్తి శ్రీ సత్య సాయి బాబా మహాసమాధి దర్శించుకోవడానికి ప్రశాంతి నిలయానికి బయలుదేరి వెళ్లారు.

## శ్రీ సత్యసాయి బాబా శత జయంతోత్సవాల సందర్భంగా సమాచారం అందించేందుకోసం " 100 యాప్" ఏర్పాటు

- : ప్రజలు, భక్తుల సౌకర్యార్థం '100 యాప్"ను సద్వినియోగం చేసుకోవాలి

- : జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్




పుట్టపర్తి,**కదిలించే వార్త/ నవంబర్ 15:** (శ్రీ సత్యసాయి జిల్లా), పుట్టపర్తిలో వెలిసిన భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతోత్సవాల సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్ ఆధ్వర్యంలోని జిల్లా పరిపాలనా విభాగం ప్రజలు, భక్తులకు సదుపాయాలు కల్పించేందుకోసం పటిష్టమైన చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా శ్రీ సత్యసాయి బాబా శత జయంతోత్సవాల సందర్భంగా క్యూఆర్ కోడ్ తో కూడిన 100 యాప్" ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా పరిపాలనా విభాగం అభివృద్ధి చేసిన "%బూ×% 100 యాప్"లో శ్రీ సత్యసాయి బాబా శత జయంతోత్సవాల సందర్భంగా 1. రోజు వారీగా ఈవెంట్ కార్యకలాపాలు, 2. పుట్టపర్తి ఆకర్షణలు, 3.వసతి, 4. వాహనాల పార్కింగ్ ప్రాంతాలు, 5.ప్రథమ చికిత్స కేంద్రాలు, 6. అత్యవసర సేవలు, 7.సమాచార కేంద్రాలు, 8. ఫిర్యాదులు, 9. కమాండ్ కంట్రోల్ సెంటర్, 10. ఆహార పంపిణీ కేంద్రాలు, 11. తాగునీటి పాయింట్లు, 12. పుట్టపర్తి చుట్టూ"నా దగ్గర" ప్రదేశాలు, తదితర అంశాల గురించి సమూల సమాచారాన్ని తెలుసుకునేందుకోసం ఈ యాప్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రజలు, భక్తులు సౌకర్యార్థం ఏర్పాటు చేసిన " 100 యాప్"ను సద్వినియోగం చేసుకోవాలని, " 100 యాప్"పై క్లిక్ చేసి ఏ రకమైన సేవ అవసరం అవుతుందనే దానిపై క్లిక్ చేస్తే ఆ రకమైన సమాచారం వెంటనే తెలియజేయబడుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని సూచించారు. కమాన్ కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ - 18002335598

## పుట్టపర్తి లో భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి మహా సమాధిని దర్శించుకున్న కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖ మంత్రి పీయుష్ గోయల్



పుట్టపర్తి **కదిలించే వార్త/ నవంబర్ 15:** భారత ప్రభుత్వ వాణిజ్య మరియు పరిశ్రమల శాఖ మంత్రి వర్యులు శ్రీ పీయుష్ గోయల్ ఈ సాయంత్రం పుట్టపర్తి ప్రశాంతినిలయానికి విచ్చేసి భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి మహా సమాధి వద్ద భక్తిపూర్వక ప్రార్థనలు చేశారు. 2016లో తొలిసారి ప్ర శా ం తి ని ల య ా ని కి వచ్చినప్పుడు అనుభవించిన ఆ దివ్యానుభూతి, తిరిగి అడుగు పెట్టగానే మళ్లీ తన హృదయాన్ని అలుముకుందని ఆయన సంతోషంగా పంచుకున్నారు. భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి జన్మ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా శ్రీ సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ శ్రీ ఆర్.జె. రత్నాకర్ ఆయనకు ఆత్మీయ స్వాగతం పలికారు. భగవాన్ సందేశాన్ని, వారి పవిత్ర సేవా మిషన్‌ను ప్రపంచానికి చాటుకోవడంలో శ్రీ సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ చేస్తున్న నిరంతర కృషిని పీయూష్ గోయల్ హృదయపూర్వకంగా అభినందించారు. ఈ సందర్భంగా శ్రీ పీయూష్ గోయల్ ప్రసంగిస్తూ భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారు ప్రతి హృదయంలో నాటిన మానవ విలువలను %-% "అందరినీ ప్రేమించండి, అందరినీ సేవించండి "హెల్ప్ ఎవర్ హర్ట్ నెవెర్ " %-% అన్న దివ్య సందేశాల్ని ఎంతో ప్రేమగా స్మరించారు. ఈ విలువలను సమాజంతో పంచుకోవడం ఎంతో ముఖ్యమని, ఇవే భారతదేశానికి నిజమైన బలం మరియు మార్గదర్శక కాంతి అని శ్రీ పీయూష్ గోయల్ పేర్కొన్నారు. భగవాన్ వారి జన్మ శతాబ్ది ఉత్సవాలలో పాల్గొనడం తనకు ఎంతో ఆనందంగా ఉందని , భవిష్యత్తులో పుట్టపర్తికి మరింత తరచుగా రావాలని ఉందన్న తన ఆకాంక్షను వ్యక్తం చేశారు. సేవాదళ్ సభ్యులు, భక్తులు మరియు శ్రీ సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ చేస్తున్న విశిష్ట సేవలను ప్రత్యేకంగా ప్రశంసిస్తూ, భగవాన్ ప్రేమ మరియు నిస్వార్థ సేవా సందేశాన్నిప్రశాంతినిలయం ద్వారా అనేక కార్యక్రమాల ద్వారా ప్రపంచమంతటా వ్యాప్తి చేయడం అభినందనీయమని శ్రీ పీయూష్ గోయల్ పేర్కొన్నారు.



## శనివారం శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి కలెక్టరేట్లో.. జన జాతీయ గౌరవ్ దివస్ సందర్భంగా ఘనంగా ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు శ్రీ బిర్సా ముండా జయంతి వేడుక నిర్వహణ



శ్రీ సత్యసాయి జిల్లా, **కదిలించే వార్త/ నవంబర్ 15:** శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో... గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జన జాతీయ గౌరవ్ దివస్ సందర్భంగా ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు శ్రీ బిర్సా ముండా జయంతి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సూర్యనారాయణ రెడ్డి, కలెక్టరేట్ ఏవో వెంకటనారాయణ, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి మోహన్ రామ్, ఎస్ డి సి రామసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## రెడ్‌బుక్ పేరుతో అరాచకాలు

### హిందూపురం వైసీపీ కార్యాలయంపై దాడిని ఖండించిన అనంత



అనంతపురం, **కదిలించే వార్త/ నవంబర్ 15:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రెడ్‌బుక్ పేరుతో అరాచకాలు సృష్టిస్తున్నారని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. ఇందులో భాగంగానే శనివారం హిందూపురంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంపై టీడీపీ గూండాల దాడి జరిగిందన్నారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. వైసీపీ కార్యాలయంపై దాడికి సంబంధించి బాధ్యులు ఎవరో సీసీ కెమెరాల్లో రికార్డయి ఉందని, తక్షణం వారిని అరెస్ట్ చేసి శిక్షించాలని పోలీసుశాఖను కోరారు. ప్రజలకు మంచి చేయడం చేతగాక ప్రశ్నిస్తే ఇలా పార్టీ కార్యాలయంపై దాడి చేసి ఫర్నీచర్ ధ్వంసం చేయడం, సిబ్బందిని విచక్షణా రహితంగా కొట్టడం హేయనీయమని పేర్కొన్నారు. ఈ రోజు అధికారం ఉందన్న అహంతో రెచ్చిపోతున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలకు భవిష్యత్‌లో తప్పకుండా గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి ఘటనలు ఎన్నో జరిగాయన్నారు. రెడ్‌బుక్ రాజ్యాంగం పేరుతో నారా లోకేష్ అరాచకశక్తులను ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు. పోలీసులు అధికార పార్టీ నేతలకు జీహుజూర్ అంటుండడం వల్లే శాంతిభద్రతల సమస్యలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. కాలం అన్నింటికీ తప్పకుండా సమాధానం చెబుతుందని, ఈ రోజు మీరు నాటే విత్తనమే భవిష్యత్‌లో మహా వృక్షమవుతుందన్న సంగతి మరచిపోవద్దని హితవు పలికారు.

## మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

- : ఈనెల 17వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ

- : జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

- : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



అనంతపురం, **కదిలించే వార్త/ నవంబర్ 15:** మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈనెల 17వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ ఈనెల 17వ తేదీన సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి...

### జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణన్ శర్మ



అనంతపురం, **కదిలించే వార్త/ నవంబర్ 15:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూపాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని అలాగే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ సూచించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ ఉద్యోగ సిబ్బందికి అవగాహన కల్పించారు. ముఖ్యంగా సమాజంలోని ప్రజలందరూసామాజిక బాధ్యతగా గుర్తించి పారిశుద్ధ్య పనులపైప్రత్యేకశ్రద్ధతీసుకోవాలని తెలిపారు. పరిశుభ్రతను వ్యక్తిగత బాధ్యతగా, సామాజిక కర్తవంగా భావించి ప్రతి ఒక్కరు తమ పరిధిలో ఉన్న పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. పరిశుభ్రత వాతావరణం ద్వారా ఆరోగ్యకర జీవనంతో జీవనంతో పాటు సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారి చేత మన ఆంధ్ర ప్రదేశ్ ను స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దడమే ప్రధాన ధ్యేయంగా తమ వంతు కృషి చేయాలంటూ ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో అలెగ్జాండర్ వివిధ విభాగాలకు చెందిన పర్యవేక్షకులు డిప్యూటీ తాసిల్దారులు తదితరులు పాల్గొన్నారు.

# చిరస్మరణీయులు శ్రీబిర్సాముండా

అనంతపురం, **కదిలించే వార్త/ నవంబర్ 15:** భారతదేశ స్వాతంత్ర్యోద్యమ సమయంలో దేశం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గిరిజన యోధుడుశ్రీ బిర్సాముండ చరిత్రలో చిరస్మ నీయులుగా నిలుస్తారని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ తెలిపారు. శనివారం ఉదయం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జన్ జాతీయ గౌరవ్ దివస్ కార్యక్రమంలో భాగంగా ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధులు శ్రీభగవాన్ బిర్సా ముండా 150 వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ తో పాటు రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వెంకటప్ప డిఆర్ఓ మలోలా, గిరిజన కో-ఆపరేటివ్ కార్పొరేషన్ సభ్యులు రమేష్ నాయక్ జిల్లా విజిలెన్స్



అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు సాకే చిరంజీవి , బంజారా సంక్షేమ సమితి సీనియర్ నాయకులు కేశవ్ నాయక్ ఉమామహేశ్వరీ, పలు శాఖలకు చెందిన అధికారులు తదితరులు జయంతి వేడుకలలో పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తొలుత జ్యోతి ప్రజలను చేసి శ్రీ బిర్సా ముండా చిత్రపటానికి నివాళులు అర్పించారు. గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థినీ బృందం ఆధ్వర్యంలో సాంప్రదాయ గిరిజన స్వాగత నృత్య ప్రదర్శనలు జరిగాయి. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 19వ శతాబ్దపు చివరి రోజుల్లో నేటి బీహార్ ఝూర?ండ్ అటవీక ప్రాంతాలలో బ్రిటిష్ కాలంలో జరిగిన మినీ ఉద్యమానికి సారథ్యం వహించిన అతి తక్కువ వయసు కలిగిన స్వాతంత్ర సమరయోధుడు బిర్సా ముండా అని తెలిపారు. పాతికేళ్లైనా రాకముందే ఆంగ్లేయులపై పిడికిలి బిగించిన బిర్సా ముండా సాహసాలను స్మరించుకుంటూ భారత ప్రభుత్వం నవంబర్ 15వ తేదీని జన్ జాతీయ గౌరవ్ దివస్ గా ప్రకటించిందని తెలిపారు. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా సమాజంలో గిరిజన ఆదివాసుల అభ్యున్నతికి అనేక కార్యక్రమాలను రూపొందించి వాటిని అమలు చేసే దిశగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. శ్రీ బిర్సా ముండా జాతికి చేసిన సేవలను గుర్తించి నేడు ప్రభుత్వం జయంతి వేడుకలు నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. గిరిజన కుటుంబాల్లోని విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కలెక్టర్ తెలిపారు. అలాగే



కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన సంక్షేమం కోసం వివిధ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న వాటిపై అవగాహన కలిగి అర్హులైన వారందరూ పథకాలను సద్వినియం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ధర్తీ అబ జన జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ కింద కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో గిరిజనాభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలవుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. గిరిజనుల అభివృద్ధి కోసం బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా ఉద్యమించి నేటి తరానికి స్ఫూర్తి



ప్రదాతగా నిలిచిన శ్రీ బర్సాముండా జీవిత చరిత్ర ను విద్యార్థులకు తెలియజేస్తూ మంచి విద్యా బోధనలను నేర్పించాలని ఉపాధ్యాయులకు కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా 1858 - 94 నాటి సర్దారీ ఉద్యమం ఫలితంగా గిరిజన సమాజంలో అనేక మార్పులుచైతన్యవచ్చిందన్నారు. తాను కూడా గతంలో అనేకప్రాంతాల్లోపనిచేసినప్పుడు గిరిజనుల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం కూడా జిల్లాలో ఉన్న గిరిజన సమస్యలను పరిశీలించి అవసరమైన మేరకు చర్యలు తీసుకొని ప్రభుత్వానికి నివేదిస్తానని గిరిజనుల సంక్షేమం కోసం తన వంతు సహకారాలు అందిస్తానని జిల్లా కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వెంకటప్ప మాట్లాడుతూ కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోది, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, నారా



లోకేష్ నేతృత్వంలో గిరిజనుల అభివృద్ధికి అనేక కార్యక్రమాల అమలుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నేడు ప్రభుత్వం స్వాతంత్ర సమరయోధుడు గిరిజన ముద్దుబిడ్డ బిర్సా ముండా జయంతిని నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. సమాజంలో ఆధునిక వ్యవస్థలు ఏర్పడక ముందే ఎన్నో సవాలను ఎదుర్కొంటూ ఈ భూమిని ప్రకృతిని రక్షించిన ఆదివాసి వీరులలో శ్రీ బిర్సా ముండా ప్రముఖుడని తెలిపారు. తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా అనేకచోట్ల నేడు ఈ మహనీయుని జయంతి వేడుకలు జరుగుతున్నట్లు పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనాభివృద్ధి కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు.గిరిజన కో-ఆపరేటివ్ కార్పొరేషన్ సభ్యులు రమేష్ నాయక్, జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు సాకే చిరంజీవి పలువురు గిరిజన సంఘాల నాయకులు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో గిరిజన ప్రజానీకం ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి జిల్లా యంత్రాంగం కృషి చేయాలని కోరారు. అలాగే శ్రీ బిర్సా ముండా జయంతి వేడుకలన ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించడం పట్ల కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు.. అనంతపురం నవోదయ కాలనీలోని గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థులు ఈ సందర్భంగా వేడుకలలో భాగంగా నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. జిల్లాలో ఈనెల 1 తేదీ నుంచి నేటి వరకు జయంతి కార్యక్రమాల్లో భాగంగా ఆయా పాఠశాలలు వసతి గృహాల్లో విద్యార్థులకు ఆటపాట క్రీడల పోటీలను నిర్వహించడం జరిగిందని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాసులు తెలిపారు. పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థినీలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, పలు సంఘాల నాయకులు రవి నాయక్, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు అనిల్ ,శంకర్, ఇందిరా, రంగనాయకులు ,తదితరులు గిరిజన పాఠశాలల విద్యార్థులు ,తదితరులు పాల్గొన్నారు.

# గత 15 సంవత్సరాలుగా ఉమ్మడి అనంతపురం జిల్లా మరియు సత్యసాయి జిల్లాలో సమగ్ర శిక్ష కార్యాలయంలో కాపనిచేస్తూ అనేక అవినీతికి పాల్పడుతున్న సోమందేపల్లి మండల విద్యాశాఖ అధికారి 2 ఆనంద్ బాబు పై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్

## రిజర్వేషన్ సాధికార పరిరక్షణ సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు జీవీ ఉజ్వల్

అనంతపురం,**కదిలించే వార్త/ నవంబర్ 15:** సోముందేపల్లి మండల విద్యాశాఖ అధికారి 2 ఆనంద్ బాబు ఉపాధ్యాయుడిగా ఎంపికై మడకశిర నియోజకవర్గం రొల్ల.మండలంలో ఉపాధ్యాయుడిగా జాయిన్ అయి అదే గ్రామంలో నేను ఎస్సీ ని ఒక ఎస్సీ వికలాంగురాలు ప్రేమించి తప్పించుకోవడానికి ప్రయత్నాలు చేయడం ఆ మహిళ కుటుంబ సభ్యుల ఒత్తిడి మేరకు భయపడి గత్యంతరం లేక వివాహం చేసుకొని తన భార్య వికలాంగురాలు ఉద్దేశంతో ఆమె సోదరిని రెండో వివాహం చేసుకున్న ఒక ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా రెండు వివాహాలు చేసుకోవడం చట్టపరంగా నేరం ఇతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి తనకున్నటువంటి వక్ర బుద్ధితో ఉపాధ్యాయుడిగా ఐదు సంవత్సరాలు సమగ్ర శిక్షలో అసిస్టెంట్ సీఎంవో గా మరియు ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న కాలంలో సీఎం ఓ గా వున్న కాలంలో తీవ్ర అవినీతి కి పాల్పడి మాతృ శాఖ కు సరెండర్ చేయడం జరిగింది తరువాత. ఐదు సంవత్సరాలు సత్యసాయి జిల్లా విడిపోయిన కాలం నుండి ఇప్పటివరకు సమగ్ర శిక్షలో అక్రమంగా రూల్స్ కి వ్యతిరేకంగా ఇన్చార్జి పేరుతో ఈయన చేయాల్సిన డ్యూటీ కాదు కానీ అక్రమ పద్ధతుల్లో సమగ్ర శిక్ష ఏపీసి దేవరాజు తో కుమ్మక్కై మొత్తం సమగ్ర శిక్ష కార్యాలయంలో జరగని పనులు జరిగినట్లు బిల్లులు క్రియేట్ చేసి ఫిజికల్ గా ఎక్కడ పనిచేయకుండా తీవ్ర అవినీతికి పాల్పడుతూ ఇప్పటివరకు తాను అన్నం పెట్టినటువంటి ఉపాధ్యాయ వృత్తినీ ప్రధానోపాధ్యాయ వృత్తినీ మరియు ఎంఈఓ విధులకు దూరంగా ఉండి అక్రమ పద్ధతిలో డిప్యూటేషన్ పేరుతో జిల్లాలో నాకంటే



ఎవరికి సమగ్ర శిక్ష పై ప్రభుత్వ పథకాలపై అవగాహన లేదనేటువంటి తప్పుడు బిల్డప్ తన వృత్తికి ద్రోహం చేసుకుంటూ సోమందేపల్లి లో విద్యాశాఖ అధికారిగా పనిచేస్తున్న కాలంలో ఏ రోజు ప్రభుత్వ పథకాల పట్లు పిల్లల చదువుపట్లు ఆలోచించకుండా ఆ మండలం తిరిగి చూడకుండా అవినీతి ధ్యేయంగా పనిచేస్తున్నటువంటి మండల విద్యాశాఖ అధికారి అవినీతి లీలలు విధులను మరిచిపోయి డిప్యూటేషన్ పేరుతో ఆదాయం వస్తున్నటువంటి సమగ్ర శిక్షలో తప్పుడు బిల్లులు తప్పుడు ఓచర్లు రికార్డ్స్ తయారు చేసి పేద ప్రజల పిల్లల యొక్క డబ్బులు లక్షలాది రూపాయలు ఉంటున్నటువంటి ఈ విద్యాశాఖ అధికారి విద్యాశాఖకే మాయని మచ్చ రిజర్వేషన్ సాధికార పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు జీవీ ఉజ్వల్

విలేకరులు మాట్లాడరు అధికారులు మాట్లాడరు ప్రజలు మాట్లాడరు గతంలో చెన్నైకొత్తపల్లి మండలం న్యామద్దలలో గ్రామంలో జడ్పీహెచ్ స్కూల్ ప్రధానోపాధ్యాయుడుగా పని చేస్తున్న కాలంలో లక్షలాది రూపాయలు ప్రభుత్వ సొమ్మును బ్యాంకు నుండి డ్రా చేసి ఒక్క పని చేయకుండా కేవలం ఓచర్లు బుక్కులు రికార్డు చేయడం తప్ప మొత్తానికి మొత్తం స్వాహా చేశాడు దీని మీద ఎంక్వయిరీ జరగాలి డిమాండ్ చేస్తున్నాం 15 సంవత్సరాలుగా ఆనంద్ బాబు చేస్తున్న ఉద్యోగంలో బయోమెట్రిక్ ఉండదు తన ఉద్యోగం చేసిన పాపాన పోలేదు అవినీతిపరుడైనటువంటి మండల విద్యాశాఖ అధికారి గురించి త్వరలోనే పై అధికారులైన ప్రిన్సిపుల్ సెక్రటరీ కి కమిషనర్ కు మరియు ఆర్జెడి కి వినతి పత్రం రిజర్వేషన్ సాధికార పరిరక్షణ సమితి తరపున తెలియజేస్తాము పేద ప్రజలు కడుపు కొడుతున్న పేద ప్రజలకు విద్యను అందించాల్సినటువంటి ఈ ఆనందబాబు అక్రమ సంపాదనకు మరిగి తన

# రైలు ఇంజిన్ అసలు పేరు ఏమిటో తెలుసా?

# చాలా మందికి తెలియని విషయం!




భారతీయ రైల్వేలు లోకోమోటివ్‌లలో అనేక మార్పులు చేశాయి. నైట్రోజన్‌తో నడిచే లోకోమోటివ్‌ను కూడా సిద్ధం చేశారు. హర్యానాలో దీని కోసం ఒక ప్లాంట్ నిర్మిస్తున్నారు. త్వరలో నైట్రోజన్ రైళ్లు కూడా నడుస్తాయి. సీఎన్‌జీ లోకోమోటివ్ కూడా తయారు చేశారు.. రైలులో ప్రయాణం సరదాగా ఉంటుంది. అందుకే చాలా మంది విమానంలో కాకుండా రైలులో ప్రయాణించడానికి ఇష్టపడతారు. ఇప్పుడు సెమీ హైస్పీడ్ రైలు అంటే వందే భారత్ ఎక్స్‌ప్రెస్ కూడా ప్రారంభమైంది. ఈ రైలు అత్యంత ఆధునిక రైలు. దీనిలో ప్రయాణించడం ఆనందాన్ని కలిగి ఉంది. అన్ని రకాల రైళ్లను వాటి గమ్యస్థానానికి తీసుకెళ్లడానికి ఇంజిన్ ప్రత్యేకమైనది. వేర్వేరు రైళ్లలో వివిధ రకాల ఇంజిన్లు అమర్చబడి ఉంటాయి. కానీ చాలా మందికి తెలియని విషయం ఏమిటంటే రైలు ఇంజిన్ అసలు పేరు ఏమిటి? చాలా మంది ఇంజిన్ పేరుతోనే తెలుసు.

**ఈ తప్పులు చేస్తే మీ క్రెడిట్ స్కోరు 100 పాయింట్లు తగ్గవచ్చు.. జాగ్రత్త!**

సాధారణ భాషలో దీనిని ఇంజిన్ అని పిలుస్తారు. కానీ రైల్వే మాన్యువల్ ప్రకారం.. దీనిని లోకోమోటివ్ అని పిలుస్తారు. సంక్షిప్తంగా దీనిని లోకో అని కూడా పిలుస్తారు. వ్యావహారిక భాషలో దీనిని ఇంజిన్ అని పిలుస్తారు కాబట్టి, సాధారణ ప్రజలు దీనిని ఇంజిన్ పేరుతో కూడా పిలుస్తారు. చాలా తక్కువ మందికి దాని అసలు పేరు తెలిసి ఉంటుంది. దాని అసలు పేరు తెలుసుకోవాలి.

భవిష్యత్తులో ఎవరైనా మిమ్మల్ని అడిగితే, మీరు త్వరగా సమాధానం ఇవ్వవచ్చు. మరో సంచలనం సృష్టించేందుకు సిద్ధమవుతున్న అంబానీ.. జియో సర్‌ప్రైజ్! మోడీ సర్కార్ బంపర్ ఆఫర్..కేవలం 4 శాతం వడ్డీకే రూ. 3 లక్షల రుణం ఉల్లిపాయలు కోసేటప్పుడు కంటి నుంచి నీళ్లు రావద్దంటే ఏం చేయాలి? ఇలా చేస్తే ఏసీ విద్యుత్ బిల్లు సగానికి తగ్గించుకోవచ్చు: కేంద్రం 13 వేలకు పైగా లోకోమోటివ్‌లు: ప్రస్తుతం దాదాపు 13 వేల ప్యాసింజర్ రైళ్లు నడుస్తున్నాయి. గూడ్స్ రైళ్లను కూడా కలుపుకుంటే ఈ సంఖ్య 23 వేలకు చేరుకుంటుంది. ప్యాసింజర్ రైళ్లలో లోకల్ రైళ్లు, లు ఉన్నాయి. వీటికి ప్రత్యేక ఇంజిన్ లేదు. ఇంజిన్ కోచ్‌కు అనుసంధానించబడి ఉంటుంది. ఆధునిక రైలు వందే భారత్ ఈ కోవకు చెందినది. దేశంలో మొత్తం ఇంజిన్ల సంఖ్య 13 వేలకు పైగా ఉంది. ఎలక్ట్రిక్ లోకోమోటివ్‌గా.. భారతీయ రైల్వేలు నెమ్మదిగా జీరో కార్బన్ వైపు పయనిస్తున్నాయి. దీన్ని దృష్టిలో ఉంచుకుని డీజిల్ ఇంజన్లు నెమ్మదిగా విద్యుత్ ఇంజిన్లుగా మారుతున్నాయి. ప్రస్తుతం 10 వేలకు పైగా విద్యుత్, దాదాపు నాలుగు వేల డీజిల్ ఇంజన్లు ఉన్నాయి. ఈ విధంగా 63 శాతం ఇంజన్లు విద్యుత్. అలాగే 37 శాతం డీజిల్ ఇంజిన్లు ఉన్నాయి. లోకోమోటివ్‌లు కూడా.. భారతీయ రైల్వేలు లోకోమోటివ్‌లలో అనేక మార్పులు చేశాయి. నైట్రోజన్‌తో నడిచే లోకోమోటివ్‌ను కూడా సిద్ధం చేశారు. హర్యానాలో దీని కోసం ఒక ప్లాంట్ నిర్మిస్తున్నారు. త్వరలో నైట్రోజన్ రైళ్లు కూడా నడుస్తాయి. సీఎన్‌జీ లోకోమోటివ్ కూడా తయారు చేశారు. (ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ మొదటిసారిగా కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ తో నడుస్తున్న బహుళ యూనిట్లను ప్రవేశపెట్టింది. అత్యంత శక్తివంతమైన లోకోమోటివ్, దాని లక్షణాలు: భారతదేశంలో అత్యంత శక్తివంతమైన ఎలక్ట్రిక్ లోకోమోటివ్, 12,000 హార్స్‌పవర్. ఇది 6,000 టన్నులకు పైగా లాగగలదు. గరిష్టంగా గంటకు 120 కి.మీ వేగాన్ని అందుకుంటుంది. దీనిని బీహార్‌లోని మాధేపురాలో ఫ్రెంచ్ కంపెనీ ఆల్‌స్టోమ్‌తో నిర్మించారు. ఇది డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్ కోసం రూపొందించబడింది. అలాగే హెల్త్‌హబ్ టెక్నాలజీని కలిగి ఉంది. ఇది కండిషన్-బేస్డ్ మెయింటెనెన్స్‌ను అనుమతిస్తుంది.

# అదృష్టం అంటే ఇదే.. 30 ఏళ్ల క్రితం రూ.1లక్ష పెట్టుబడి పెడితే.. రూ.80 కోట్లు లాభం!




ఓ వ్యక్తికి ఇంట్లో బీరువాలో దాచిన పాత పేపర్ల రూపంలో ధనలక్ష్మి వరించింది. ఎప్పుడో 90%లో అతని తండ్రి కొన్న స్టాక్ మార్కెట్ షేర్ తాలూకు పేపర్లు ఇప్పుడు ఏకంగా కోట్ల ధర పలికాయి. అంతే ఒక్కసారిగా ఎగిరిగంతేశాడు. 30 ఏళ్ల తర్వాత సదరు షేర్ పేపర్ల మార్కెట్ విలువ ఒకటి కాదు రెండు కాదు ఏకంగా.. సౌరవ్ దత్తా అనే వ్యక్తి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లో పెట్టిన పోస్టు ఒకటి ప్రస్తుతం వైరల్‌గా మారింది. అతని వివరాలు పూర్తిగా తెలియనప్పటికీ సౌరవ్ పోస్టు సర్వత్రా చర్చణీయాంశంగా మారింది. దీంతో ఈ పోస్టు ఏ మాత్రం అనుభవంలేని పెట్టుబడిదారుల దృష్టిని ఆకర్షించింది. సౌరవ్ తన దివంగత తండ్రి నుంచి స్టీల్ షేర్లను వారసత్వంగా పొందానని, ఇది ఊహించని విధంగా కోట్ల లాభం తెచ్చిపెట్టిందని పేర్కొంటూ ఎక్స్ ఖాతాలో శనివారం (జూన్ 7, 2025) పోస్ట్ చేశారు. 1990లలో కేవలం రూ.1 లక్షకు కొనుగోలు చేసిన ఈ షేర్లు 30 యేళ్ల తర్వాత ప్రస్తుతం దాదాపు రూ. 80 కోట్ల మార్కెట్ విలువకు పెరిగాయని తెలిపాడు. ఈ పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది. ఈక్విటీ మార్కెట్లలో దీర్ఘకాలిక పెట్టుబడుల ప్రయోజనాలకు ఈ సంఘటన ఓ నిదర్శనం. సరైన సమయంలో నాణ్యమైన కంపెనీలలో పెట్టుబడి పెట్టడం దీర్ఘకాలంలో ప్రయోజనాలను అందిస్తుంది. నెటిజన్లు ఈ పోస్టుపై భిన్నంగా స్పందిస్తున్నారు. అధిక మంది దీర్ఘకాలిక పెట్టుబడులకు మద్దతు ఇస్తున్నారు. బలమైన వ్యాపారాలలో వాటాలను విక్రయించడానికి తొందరపడటం కంటే, పెట్టుబడిదారులు సమయానికి రాబడిని ఉత్పత్తి చేయడానికి అవకాశం ఇవ్వాలని ఓ నెటిజన్ అభిప్రాయపడ్డాడు. అయితే ప్రస్తుత టాపిక్ పెట్టుబడి గురించి మాత్రమే కాదు.. ఇది ఆర్థిక వారసత్వాలను నిర్మించడం గురించి కూడా అని ఒక నెటిజన్ పేర్కొన్నారు. కొనండి.. మర్చిపోండి.. అంటూ ఇంకో నెటిజన్, నాణ్యమైన స్టాక్‌లను కొనుగోలు చేయడం, రోజువారీ లావాదేవీలు విస్మరించడం అద్భుతాలు చేస్తుందని మరో నెటిజన్ కామెంట్ సెక్షన్‌లో పేర్కొన్నారు. స్టాక్ స్ప్లిట్‌లు, బోనస్ ఇష్యూలు, డివిడెండ్ చెల్లింపులు వంటి కార్పొరేట్ చర్యలు సంచిత ప్రభావం సంపద సృష్టికి గణనీయంగా దోహదం చేస్తాయని ఇంకొకరు రాసుకొచ్చారు. ఆమెకు 90.. అతడికి 95ఏళ్లు.. 70ఏళ్లుగా సహజీవనం!.. విచిత్ర ప్రేమ కథ అడవిలో 3 రోజులుగా ఆగి ఉన్నకారు.. దగ్గరికెళ్లి చూడగా షాకింగ్ సీన్! మేడిగడ్డ బ్యారేజీలో ఆరుగురు యువకుల గల్లంతు! అంతా 20 ఏళ్లలోపు వారే జూబ్లీహిల్స్ మాగంటి గోపీనాథ్ కన్నుమూత.. ఇక ప్రస్తుత స్టాక్ మార్కెట్‌లో స్టీల్ బలమైన ట్రాక్ రికార్డ్‌ను ప్రతిబింబిస్తుంది. గత షేర్ ధర రూ.1,004.50 వద్ద ముగిసింది. ఇది మునుపటి సెషన్ ముగింపు రేటు రూ.968.65కు 3.70% పెరుగుదలను సూచిస్తుంది. 1996లో కంపెనీ పబ్లిక్ లిస్టింగ్ అయినప్పటి నుండి %జీూఔ% స్టీల్ షేర్ విలువ ఏకంగా 4,865 శాతానికిపైగా పెరిగింది. అప్పట్లో షేర్లు ఒక్కొక్కటి కేవలం రూ.20 కంటే తక్కువ ధరకు ట్రేడ్ అయ్యేవి.

# ఈ ఆధార్ కార్డు 5 సంవత్సరాలు మాత్రమే చెల్లుతుంది.. ఎందుకో తెలుసా?




నేటి కాలంలో ఆధార్ కార్డు చాలా ముఖ్యమైన పత్రం. దేశంలోని దాదాపు ప్రతి పౌరుడి వద్ద ఆధార్ కార్డు ఉంటుంది. ఆధార్ కార్డు గుర్తింపు కార్డుగా పనిచేస్తుంది. దీనితో పాటు, భారతదేశంలో అనేక ప్రభుత్వ సౌకర్యాలు, పథకాలకు ఇది.. నవజాత శిశువుల నుండి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరికీ ఆధార్ కార్డు పొందడం చాలా ముఖ్యం.చేసుకోవడం చాలా ముఖ్యం. ఇది భారతీయ పౌరులకు గుర్తింపు కార్డుగా పనిచేస్తుంది. ఏది ఏమైనప్పటికీ, నేటి కాలంలో ఆధార్ కార్డు చాలా ముఖ్యమైన పత్రం. దేశంలోని దాదాపు ప్రతి పౌరుడి వద్ద ఆధార్ కార్డు ఉంటుంది. ఆధార్ కార్డు గుర్తింపు కార్డుగా పనిచేస్తుంది. దీనితో పాటు, భారతదేశంలో అనేక ప్రభుత్వ సౌకర్యాలు, పథకాలకు ఇది అవసరం. అటువంటి పరిస్థితిలో ఇంకా ఆధార్ కార్డు తీసుకోని వ్యక్తి చాలా అరుదు. కానీ సాధారణ ఆధార్ కార్డు కాకుండా, నీలి ఆధార్ కార్డు కూడా ఉందని మీకు తెలుసా..? దీనితో పాటు సాధారణ ఆధార్ కార్డుతో పాటు నీలి ఆధార్ కార్డును పొందడం కూడా అవసరం. దేశంలో 5 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు నీలి ఆధార్ కార్డులు జారీ చేస్తారు. కార్డును బాల్ ఆధార్ అని కూడా పిలుస్తారు. నీలి ఆధార్ కార్డును తయారు చేయడానికి బయోమెట్రిక్స్ అవసరం లేదు. ఈ బాల్ ఆధార్ కార్డులను బిడ్డ పుట్టిన సమయంలో జనన ధృవీకరణ పత్రం, తల్లిదండ్రుల ఆధార్ కార్డు ద్వారా తయారు చేస్తారు.

**రోజుకు కేవలం రూ.50 పెట్టుబడితో మీ చేతికి రూ. 35 లక్షలు**

మరో సంచలనం సృష్టించేందుకు సిద్ధమవుతున్న అంబానీ.. జియో సర్‌ప్రైజ్! మోడీ సర్కార్ బంపర్ ఆఫర్..కేవలం 4 శాతం వడ్డీకే రూ. 3 లక్షల రుణం ఉల్లిపాయలు కోసేటప్పుడు కంటి నుంచి నీళ్లు రావద్దంటే ఏం చేయాలి? ఇలా చేస్తే ఏసీ విద్యుత్ బిల్లు సగానికి తగ్గించుకోవచ్చు: కేంద్రం బ్లూ ఆధార్ కార్డ్ చెల్లుబాటు: ఈ బ్లూ ఆధార్ కార్డును భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ కూడా జారీ చేస్తుంది. ఇది 12 అంకెల ప్రత్యేక సంఖ్య. ఈ నీలి రంగు ఆధార్ కార్డు 5 సంవత్సరాలు లేదా అంతకంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లల కోసం జారీ చేస్తారు. ఈ ఆధార్ కార్డు 5 సంవత్సరాలు చెల్లుతుంది. దీని తరువాత ఈ ఆధార్ కార్డును అప్‌డేట్ చేయాలి. ఈ నీలి రంగు ఆధార్ కార్డును 5 సంవత్సరాల వయస్సు తర్వాత ఉపయోగించలేరు. ఈ ఆధార్ కార్డులో పిల్లల ఫోటో మాత్రమే ఉంటుంది.

**రైలు ఇంజిన్ అసలు పేరు ఏమిటో తెలుసా? చాలా మందికి తెలియని విషయం!**

**బ్లూ ఆధార్ కార్డు కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోండి:**

ఆన్‌లైన్‌లో నీలిరంగు ఆధార్ కార్డు పొందడానికి మీరు ముందుగా వెబ్‌సైట్‌ను సందర్శించాలి. దీనిలో తల్లిదండ్రులు ఆధార్ రిజిస్ట్రేషన్‌లో పిల్లల అవసరమైన సమాచారాన్ని ఇవ్వడంతో పాటు వారి నంబర్‌ను నమోదు చేయాలి. రిజిస్ట్రేషన్ ప్రక్రియ కోసం నమోదు కేంద్రాన్ని బుక్ చేసుకోవాలి. ఇక్కడ తల్లిదండ్రుల ఆధార్ కార్డు, చిరునామా రుజువు, పిల్లల జనన ధృవీకరణ పత్రం వంటి అవసరమైన పత్రాలను తనిఖీ చేస్తారు. దీని తర్వాత ఆధార్ కార్డు 60 రోజుల్లోపు జారీ చేస్తారు అధికారులు. ఇది పోస్ట్ ద్వారా ఇచ్చిన చిరునామాకు అందుతుంది. 5 సంవత్సరాల తర్వాత దీనిని అప్‌డేట్ చేసుకోవాలి.

# భారతదేశంలో త్వరలో స్టార్ లింక్ సేవలు కిట్ ధర తెలిస్తే షాక్




భారతదేశంలో డేటా వినియోగం భారీగా ఉంటుంది. ముఖ్యంగా దేశంలో జియో రాకతో ప్రతి ఒక్కరికీ ఇంటర్నెట్ అనేది తప్పనిసరి అవసరంగా మారింది. అయితే ఏళ్లుగా భారతీయులు ఎలోన్ మస్క్ తీసుకొచ్చిన స్టార్ లింక్ సేవలపై ఆసక్తి చూపుతున్నారు. ఈ నేపథ్యంలో త్వరలోనే స్టార్ లింక్ సేవలు దేశంలో అందుబాటులోకి రానున్నాయని నిపుణులు చెబుతున్నారు. ఎలోన్ మస్క్‌కు చెందిన స్టార్ లింక్ భారతదేశంలో ఉపగ్రహ కమ్యూనికేషన్ (సాట్కామ్) సేవలకు లైసెన్స్ పొందింది. స్టార్ లింక్‌కు 15 నుంచి 20 రోజుల్లో ట్రయల్ స్పెక్ట్రం మంజూరు చేసే అవకాశం ఉంది. అయితే భారతీయ వినియోగదారులు స్టార్‌లింక్ సేవలను పొందేందుకు ఎంత ఖర్చు చేయాలి? అని ఆలోచిస్తున్నారు. గతంలో నెలకు రూ.3,000-రూ.7,000 వరకు ఉంటుందని నిపుణులు అంచనా వేయగా ప్రమోషనల్ అన్‌లిమిటెడ్ డేటా ప్లాన్‌లతో ప్రారంభమవుతుందని 10 డాలర్ల కంటే తక్కువగా స్టార్ లింక్ సేవలను పొందవచ్చని తెలుస్తుంది. అంటే భారతీయ కరెన్సీలో దాదాపు రూ.850 మాత్రమే. అయితే స్టార్‌లింక్ సేవలను భారతదేశంలో నిర్ణీత మొత్తంలో అందుబాటులోకి తీసుకొస్తారని గతంలో అంచనా వేయగా, ఇప్పుడు సాంప్రదాయ బ్రాడ్‌బ్యాండ్ సేవలతో పోటీ పడేలా అందరికీ అందుబాటులోకి తీసుకొచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు. వినియోగదారులు ప్లాన్ ధరతో సంబంధం లేకుండా స్టార్‌లింక్ హార్డ్‌వేర్ కిట్‌ను కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ఇందులో శాటిలైట్ డిష్, వైఫై రూటర్ ఉంటాయి. ఈ కిట్ ధర రూ.20,000 నుంచి రూ.35,000 వరకు ఉంటుందని అంచనా. స్టార్ లింక్ సేవలను యాక్సెస్ చేయడానికి ఒకేసారి పెట్టుబడి అవసరం అవుతుంది. అయితే ఈ గణాంకాలు ఊహాజనితమైనవి ఎందుకంటే కంపెనీ ఇంకా అధికారికంగా భారతదేశం కోసం దాని తుది ధరల నిర్మాణాన్ని ప్రకటించలేదు. స్టార్‌లింక్ భూమికి కేవలం 550 కి.మీ ఎత్తులో ఉన్న తక్కువ భూమి కక్ష్యలో ఉపగ్రహాల సమూహాన్ని నిర్వహిస్తుంది. సాంప్రదాయ జియోస్టేషనరీ ఉపగ్రహాల కంటే చాలా దగ్గరగా వేగవంతమైన ఇంటర్నెట్ సదుపాయాన్ని అందిస్తుంది. స్టార్ లింక్ సేవలు ఇప్పటికే 70 కి పైగా దేశాల్లో అందుబాటులో ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా అత్యంత మారుమూల, విపత్తు-ప్రభావిత ప్రాంతాలకు విస్తరించాలని లక్ష్యంగా భారత్‌లో స్టార్ లింక్ సేవలను అందుబాటులోకి తీసుకురావాలని భావిస్తున్నారు. స్పేస్‌ఎక్స్ ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా దాదాపు 7,000 ఎల్‌ఈఓ ఉపగ్రహాలను మోహరించింది. వీటి సంఖ్యను 40,000 కు పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. సంఘర్షణ ప్రాంతాల నుంచి విపత్తు ప్రభావిత ప్రాంతాల వరకు అత్యంత మారుమూల, సవాలుతో కూడిన భూభాగాలలో కూడా ఇంటర్నెట్ సదుపాయాన్ని కల్పిస్తుంది. అయితే స్టార్ లింక్‌కు దేశంలో ముందస్తు స్పెక్ట్రమ్ ఛార్జీలు ఉండకపోవచ్చని నిపుణులు చెబుతున్నారు. స్టార్‌లింక్ వంటి సేవలకు ఆర్థిక ప్రవేశ అడ్డంకిని సులభతరం చేసేలా ట్రాయ్ ఈ తరహా చర్యలు తీసుకుంది.





# మంగ్లీ కొత్త సాంగ్..

# ఎక్కడ చూసినా అదే వైబ్..

సింగర్ మంగ్లీ సాంగ్స్ కు ఎలాంటి క్రేజ్ ఉందో అందరికీ తెలిసిందే. తెలంగాణ ఫోక్ సాంగ్స్? తో పాపులర్ అయిన ఆమె.. తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది. తనదైన వాయిస్ తో వరుస అవకాశాలు దక్కించుకుంటున్న మంగ్లీ.. తెలంగాణకు పల్లె పాటలు, ఫోక్ గీతాలు పాడటంలో ఎక్స్పర్ట్ అని చెప్పడంలో డౌట్ అక్కర్లేదు. బతుకమ్మ నుంచి బోనాల పాటల వరకు మంగ్లీ పాడని పాట లేదని చెప్పాలి. ఆమె గాత్రానికి శ్రోతలు ఫిదా కావాల్సిందే. పక్కా ఫోక్ సాంగ్ అయినా.. సినిమా పాటలు అయిన తన వాయిస్ తో మెస్మరైజ్ చేయడం గ్యారెంటీ ఇప్పటివరకు అనేక చిత్రాల్లో సూపర్ హిట్ సాంగ్స్ ను మంగ్లీ తనదైన శైలిలో ఆలపించిన విషయం తెలిసిందే. బావా బావమరుదులు రిస్క్ చేస్తున్నారా? ఎప్పటికప్పుడు కొత్త కొత్త ప్రైవేట్ సాంగ్స్ తో సందడి చేసే మంగ్లీ.. ఇప్పుడు మరో ఫోక్ సాంగ్ తో సందడి చేయనుంది. బాయిలోనే బల్లి పలికే అంటూ సాగనున్న పాటను మరో సింగర్ నాగవ్వతో కలిసి మంగ్లీ ఆలపించారు. అందుకు సంబంధించిన గ్లింప్స్ రిలీజ్ అవ్వగా.. మరికొద్ది రోజుల్లో ఫుల్ సాంగ్ విడుదల కానుంది. ఆ సాంగ్ గ్లింప్స్ ఇప్పుడు మామూలు రెస్పాన్స్ సొంతం చేసుకోవడం లేదని చెప్పాలి. ఇప్పటి వరకు యూట్యూబ్ లో 1.2 మిలియన్లకు పైగా వ్యూస్ సంపాదించుకుంది. యూట్యూబ్ ను షేక్ చేస్తున్న గ్లింప్స్.. ఎక్కడ చూసినా సందడి చేస్తూనే ఉంది. ఇన్ స్టాగ్రామ్ లో అయితే అనేక మంది ఆ గ్లింప్స్ కు రీల్స్ చేస్తూ పోస్ట్ చేస్తున్నారు. ఒక్క వీడియోతో సోషల్ మీడియా షేక్.. బ్యాక్ గ్రౌండ్ తెలిస్తే షాక్.. మొత్తానికి బాయిలోనే బల్లి పల్లికే పాట దూసుకుపోతోంది. ముఖ్యంగా సింగర్ మంగ్లీ పాట పాడితే ఆ హుషారు ఎలా ఉంటుందో తెలుసుగా.. ఫోక్ సాంగ్స్ లో హంగామా తెలసుగా.. ఇప్పుడు కూడా సాంగ్ విషయంలో అదే రిపీట్ అయింది. దానికి తోడు మంగ్లీ అదిరిపోయే స్టెప్పులు వేయడంతో.. మరింత ఆకట్టుకునే విధంగా మారింది. ఏదేమైనా ఫుల్ సాంగ్ వచ్చాక మాత్రం ఏ డీజేలో అయినా అదే ప్లే అవ్వడం పక్కా అనే చెప్పాలి. కమల్ ఇస్లావత్ రాసిన ఆ పాటను సురేష్ బొబ్బిలి హుషారెత్తించే ట్యూన్ తో కంపోజ్ చేశారు. శేఖర్ వైరస్ కొరియోగ్రఫీ బాధ్యతలు తీసుకోగా.. దాము రెడ్డి కోస్నం దర్శకుడిగా వ్యవహరించారు. మరి బాయిలోనే బల్లి పలికే కంప్లీట్ సాంగ్ ఎప్పుడు వస్తుందో.. ఎలాంటి సంచలనం సృష్టిస్తుందో వేచి చూడాలి.

# ఫ్యాన్ మూమెంట్: జక్కన్నతో శృతి!

అందులో భాగంగానే ఇప్పుడు శృతిహాసన్ కూడా తన ఫేవరెట్ సెలబ్రిటీతో ఫోటో దిగి మరీ షేర్ చేస్తూ.. ఫ్యాన్ గర్ల్ మూమెంట్ అంటూ ఫోటోని షేర్ చేసుకుంది.



ప్రతి ఒక్కరు ఎవరో ఒకరిని అభిమానిస్తూ ఉంటారు. అది సినిమా ఇండస్ట్రీలో అయినా సరే లేదా ఇతర రియల్ లైఫ్ లో అయినా సరే.. ఇక ఫ్యాన్స్ అనగానే ఎక్కువ గుర్తుకు వచ్చేది సినిమా ఇండస్ట్రీ వారికే. సినిమా ఇండస్ట్రీలో ఉండే ఎంతో మంది హీరో హీరోయిన్లకు,డైరెక్టర్లకు, సింగర్లకు అభిమానులు ఉంటారు. ఇకపోతే సెలబ్రిటీలకు అభిమానులు ఉండడమే కాదు ఆ సెలబ్రిటీలకు కూడా ఫేవరెట్ సెలబ్రిటీలు ఉంటారనడంలో సందేహం లేదు. అలా ఇప్పటికే ఇండస్ట్రీలో ఉండే ఎంతోమంది హీరోలు, హీరోయిన్లు తమ అభిమాన సెలబ్రిటీల గురించి చెప్పి అందరిని ఆశ్చర్యపరిచారు. అందులో భాగంగానే ఇప్పుడు శృతిహాసన్ కూడా తన ఫేవరెట్ సెలబ్రిటీతో ఫోటో దిగి మరీ షేర్ చేస్తూ.. ఫ్యాన్ గర్ల్ మూమెంట్ అంటూ ఫోటోని షేర్ చేసుకుంది. బావా బావమరుదులు రిస్క్ చేస్తున్నారా? విషయంలోకి వెళ్తే.. శృతిహాసన్ రీసెంట్ గా రాజమౌళి, మహేష్ బాబు కాంబోలో వస్తున్న ఎస్ఎస్ఎంబి 29 మూవీకి సంబంధించిన సంచారి అనే సాంగ్ ని పాడిన సంగతి మనకు తెలిసిందే. మహేష్ బాబు పాత్రని ఎలివేట్ చేస్తూ సంచారి అనే సాంగ్ ని మ్యూజిక్ డైరెక్టర్ కీరవాణి.. చైతన్య ప్రసాద్ తో అద్భుతంగా రాయించారు. ఈ అద్భుతమైన పాటకి శృతిహాసన్ తన గొంతుతో ప్రాణం పోసింది. అలా సైలెంట్ గా వచ్చిన సంచారి సాంగ్ సోషల్ మీడియాలో మెయిన్ మీడియాలో సంచలనం క్రియేట్ చేస్తోంది. ఒక్క వీడియోతో సోషల్ మీడియా షేక్.. బ్యాక్ గ్రౌండ్ తెలిస్తే షాక్.. అయితే మహేష్ బాబు నటించిన మూవీలో పాట పాడి భాగమైన శృతిహాసన్ తాజాగా రాజమౌళితో ఉన్న ఫోటోలు షేర్ చేసుకొని ఫ్యాన్ గర్ల్ మూమెంట్ అంటూ రాసుకొచ్చింది. అయితే రాజమౌళికి శృతిహాసన్ పెద్ద వీరాభిమానట. అలా ఆయన్ని కలవడంతో ఇది ఫ్యాన్ గర్ల్ మూమెంట్ అంటూ సోషల్ మీడియాలో ఈ ఫోటోని షేర్ చేసి తెగ సంబరపడిపోయింది. ప్రస్తుతం శృతిహాసన్ షేర్ చేసిన ఈ ఫోటో నెట్టింట వైరల్ గా మారడంతో చాలామంది శృతిహాసన్ ఈ పోస్ట్ పై కామెంట్లు పెడుతున్నారు.. అలా శృతిహాసన్ తన అభిమాన డైరెక్టర్ ని కలుసుకొని.. ఆ ఫోటోలను అభిమానులతో పంచుకుంది. స్టార్ డైరెక్టర్ తో విలక్షణ నటుడు! శృతిహాసన్ హీరోయిన్ గానే కాకుండా గాయనిగా కూడా ఇండస్ట్రీకి తెలుసు. సినిమాల్లోకి గాయనిగా ఎంట్రీ ఇచ్చిన శృతిహాసన్ ఆ తర్వాత హీరోయిన్ గా మారింది. ఒకప్పుడు వరుస ఫ్లాప్ లతో ఐరన్ లెగ్ హీరోయిన్ గా పేరు సంపాదించిన ఈ ముద్దుగుమ్మ.. గబ్బర్ సింగ్ మూవీతో స్టార్డం సంపాదించింది.ఆ తర్వాత వరుస సినిమాలు చేస్తూ ఇండస్ట్రీలో రాణిస్తున్న శృతిహాసన్.. చాలా రోజుల తర్వాత ఎస్ఎస్ఎంబి 29 మూవీ కోసం సంచారి అనే సాంగ్ పాడి మరొకసారి సింగర్ గా అవతారం ఎత్తింది. ఈ పాటకి అభిమానుల నుండి మంచి రెస్పాన్స్ రావడంతో పాటు శృతిహాసన్ వాయిస్ ని పొగుడుతున్నారు. శృతిహాసన్ రీసెంట్ గానే రజినీకాంత్ నటించిన కూలీ మూవీలో కీ రోల్ పోషించింది.



అన్నీ నాకే తెలుసు..నాకు తెలియంది ఏం లేదు. ప్రపంచమే నన్ను చూసి నేర్చుకుంటుందని కొందరు అతి నమ్మకాన్ని ప్రదర్శిస్తుంటారు.

అన్నీ నాకే తెలుసు..నాకు తెలియంది ఏం లేదు. ప్రపంచమే నన్ను చూసి నేర్చుకుంటుందని కొందరు అతి నమ్మకాన్ని ప్రదర్శిస్తుంటారు. తెలిసింది గోరంత అయినా కొండత తెలిసినట్లు అతిగా మాట్లాడుతుంటారు. తాజాగా అలాంటి వారిని ఉద్దేశించి బాలీవుడ్ నటి సోనాక్షి సిన్హా ఆసక్తికర వ్యాఖ్యలు చేసారు. అన్నీ తెలుసని అనుకున్న రోజే తమకు అదే చివరి రోజు అవుతుందని అభిప్రాయపడింది. 'కొందరు తమని తప్పు అంటే ఎంత మాత్రం ఒప్పుకోరు. తామే రైట్ అని బుకాయిస్తారు? చేసిన పని తప్పు అని ఒప్పుకోవడానికి వాళ్లకి ఎంత మాత్రం మనసు రాదు. బావా బావమరుదులు రిస్క్ చేస్తున్నారా? జీవితంలో ప్రతీ దశకు వర్తింపు: తప్పును స్వీకరించడంలో తప్పుముంది? నేనెప్పుడు తప్పుడు, వైఫల్యాల గురించి భయపడను.తప్పులు చేయడం ద్వారా కొత్త విషయాలు తెలుస్తాయి. చేసిన తప్పును మళ్లీ చేయకుండా జాగ్రత్త పడతాం. పిల్లలకు కూడా అంతే నడిచే వయసులో పిల్లలు చాలాసార్లు కింద పడతారు. అలా పడినప్పుడే మళ్లీ లేచి ఎంత బలంగా నడవగలం అన్నది వాళ్లకీ అర్ధమవుతుంది. కింద పడ్డామని భయపడి పైకి లేవడం మానేయరుగా. ఆ క్షణానికి భయపడినా తగిలిన గాయం మానిన తర్వాత మళ్లీ లేచి నడక మొదలు పెడతారు. అందుకే జీవితంలో ప్రతీ దశకు, ప్రతీ వృత్తికి ఇది వర్తిస్తుందని నేను నమ్ముతాను. ఒక్క వీడియోతో సోషల్ మీడియా షేక్.. బ్యాక్ గ్రౌండ్ తెలిస్తే షాక్.. వారికెందుకో మనసు రాదు: కొన్నిసార్లు తప్పులు కూడా మంచి చేస్తాయన్నారు. 'ఈ విషయాన్ని అనుభవ పూర్వకంగానే తెలుసుకున్నాను. చాలా మంది ఫలానా పని చేసి తప్పు చేసామని ఆక్షణంలో బాధపడినా? తర్వాత అదే రైట్ అవుతుందన్నారు. 'నటిగా రకరకాల పరిశ్రమల్లో పని చేసాను. ఎంతో మంది భిన్నమైన వ్యక్తులను కలిసాను. అక్కడ సంస్కృతి, సంప్రదాయాల గురించి తెలుసుకున్నాను. వాళ్ల దగ్గరకు వెళ్లి? అక్కడ నేనే కెరెక్ట్ అని మొండిగా మాట్లాడటం అన్నది మూర?త్వం అవుతుంది. కొందరు మనుషులు ఇదే తీరులో కనిపిస్తారు. చేసిన పని తప్పు అయినా? దాన్ని అంగీకరించడానికి మనసు మాదన్నారు. స్టార్ డైరెక్టర్ తో విలక్షణ నటుడు! రేసులో ఇంకా వెనుకబడే: అలాంటి వారి విషయంలో చెప్పే ప్రయత్నం చేస్తాను. మారకపోతే వారి ఖర్మ అని వదిలేస్తాను' అని తెలిపింది.ఇక సోనాక్షి సినిమాల విషయానికి వస్తే ఇటీవలే అమ్మడు టాలీవుడ్ లో లాంచ్ అయిన సంగతి తెలిసిందే. సుధీర్ బాబు హీరోగా నటించిన 'జటాధర' సినిమాలో ఓ కీలక పాత్ర పోషించింది. అమ్మడి పాత్రకు మంచి గుర్తింపు దక్కింది. మరి ఆ గుర్తింపుతో తెలుగులో కొత్త అవకాశాలు అందుకుంటుందేమో చూడాలి. ప్రస్తుతం బాలీవుడ్ లో మాత్రం నటిగా బిజీగా ఉంది. అయితే సోనాక్షి నటిగా ప్రయాణం ప్రారంభించి చాలా కాలమవుతున్నా? ఇంకా స్టార్ లీగ్ లో మాత్రం చేరలేదు. ఓ పెద్ద సినీ నేపథ్యమున్న కుటుంబం నుంచి వచ్చినా సోనాక్షి రేసులో వెనుకబడిన మాట మాత్రం వాస్తవం.

## అన్నీ తెలుసనుకుంటే పప్పులో కాలేసినట్లే!



## సంతాన ప్రాప్తిరస్తు పబ్లిక్ టాక్ ఏంటి..?




వందల కోట్ల బడ్జెట్ తో తెరకెక్కించే స్టార్ సినిమాలే కాదు వెరైటీ కంటెంట్ తో వచ్చే చిన్న సినిమాలు అదే లో బడ్జెట్ సినిమాలను కూడా ప్రేక్షకులు ఆదరిస్తారు. ప్రధానంగా ఆడియన్స్ ని ఎంటర్టైన్ చేయాలనే ప్లాన్ తో వచ్చే సినిమాలకు ఎక్కువ స్కోప్ దొరుకుతుంది. అందుకే చిన్న సినిమాలన్నీ ప్రధానంగా కామెడీని బేస్ చేసుకునే చేస్తుంటారు. ఈ విధంగానే లాస్ట్ వీక్ ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో వచ్చి సక్సెస్ అందుకుంది. ఈ వారం మరో సినిమా సంతాన ప్రాప్తిరస్తు సినిమా వచ్చింది. సంతాన ప్రాప్తిరస్తు సినిమాకు క్రిటిక్స్ దగ్గర నుంచి మిశ్రమ స్పందన వచ్చిన ఈ సినిమాకు పబ్లిక్ ఒపీనియన్ ఎలా ఉందో చూద్దాం.. ఎంచుకున్న పాయింట్ దాన్ని నడిపించిన తీరు.. సంజీవ్ రెడ్డి డైరెక్ట్ చేసిన ఈ సినిమాలో విక్రాంత్, చాందిని చౌదరి లీడ్ రోల్స్ లో నటించారు. సినిమా టైటిల్ కు తగినట్టుగానే పిల్లలు పుట్టరనే ప్రాబ్లం ఉన్న హీరో ప్రేమించిన అమ్మాయిని పెళ్లి చేసుకున్నాక వచ్చే సమస్యలతోనే ఈ సినిమా కథ కథనం నడుస్తుంది. ఐతే ఎంచుకున్న పాయింట్ దాన్ని నడిపించిన తీరు ఆడియన్స్ ని ఎంటర్టైన్ చేస్తున్నాయని రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమా ఒక ఫ్యామిలీ ఎంటర్టైనర్ గా ఈ వీక్ ఆడియన్స్ ని మెప్పించేలా ఉందని ఆడియన్స్ రియాక్షన్ ఉంది. ఫ్యామిలీ ఆడియన్స్ ఓ సినిమాను బాగుంది అంటే అది కచ్చితంగా సక్సెస్ అవుతుంది. ఐతే ఈ వారం రిలీజైన సినిమాల్లో ఎక్కువగా ఎంటర్టైనింగ్ గా ఉంది కాబట్టి సంతాన ప్రాప్తిరస్తు సినిమాకే ఆడియన్స్ ఇంట్రెస్ట్ ఉంది. పోటీగా వచ్చిన సినిమాలు వెరైటీ కథ కావడంతో ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియన్స్, ఎంటర్టైన్మెంట్ ప్రధానంగా సంతాన ప్రాప్తిరస్తు ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ తెచ్చుకుంటుంది. ఐతే సినిమాలో అక్కడక్కడ కాస్త ట్రాక్ తప్పినా వారు పెట్టిన టికెట్ కి వర్త్ వాచింగ్ అనిపించేలా ఈ సినిమా ఉందని అంటున్నారు. అంతేకాదు సినిమా రిలీజ్ ముందు ప్రమోషన్స్ కూడా సంతాన ప్రాప్తిరస్తు సినిమాకు ప్లస్ అయ్యాయి. సినిమాలో లీడ్ పెయిర్ తో పాటు వెన్నెల కిషోర్ కామెడీ, తరుణ్ భాస్కర్, అభినవ్ గోమఠం కూడా బాగా ఎంటర్టైన్ చేశారు. క్లైమాక్స్ లో ఎమోషన్ అయితే వర్క్ అవుట్.. ఇక సినిమాకు ఏదైతే బలంగా ఉండాల్సిన క్లైమాక్స్ కూడా ఎమోషనల్ గా కొంతమేరకు ఆడియన్స్ ని మెప్పించింది. అందుకే సంతాన ప్రాప్తిరస్తు ఈ వారం రిలీజైన సినిమాల్లో ఎంటర్టైన్మెంట్ కోరుకునే ఆడియన్స్ కి ఫస్ట్ ఛాయిస్ అయ్యే ఛాన్స్ ఉందని ఆడియన్స్ చెబుతున్నారు. ఐతే సినిమాలో కొన్ని విషయాల్లో అక్కడక్కడ గాడి తప్పినా ఓవరాల్ గా ఏదైతే మేకర్స్ అనుకున్నారో దాని వరకు ఐతే బెటర్ అవుట్ పుట్ ఇచ్చారని ప్రేక్షకుల స్పందన వస్తుంది. సంతాన ప్రాప్తిరస్తు సినిమాకు క్రిటిక్స్ రివ్యూ రేటింగ్ ఎలా ఉన్నా కూడా ఆడియన్స్ కు మాత్రం ఇదొక వన్ టైం వాచబుల్ ఎంటర్టైనింగ్ సినిమాలాగా వారు చెబుతున్నారు. అఫ్కోర్స్ సినిమాలో కొన్ని ట్రాక్ తప్పినా ఇంకాస్త బెటర్ స్క్రీన్ ప్లే ఉండి ఉంటే యునానిమస్ గా హిట్ టాక్ వచ్చే ఛాన్స్ ఉండేది.

# బావా బావమరుదులు రిస్క్ చేస్తున్నారా?



టాలీవుడ్ యంగ్ హీరోలు, బావా బావమరుదులు శర్వానంద్, రామ్ ప్రస్తుతం తమ అప్ కమింగ్ మూవీలతో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. ఇద్దరూ బాక్సాఫీస్ వద్ద సరైన హిట్ కోసం వెయిట్ చేస్తున్నారు. మంచి విజయం సాధించి గట్టి కమ్ బ్యాక్ ఇవ్వాలని చూస్తున్నారు. అందుకు గాను కొత్త చిత్రాల కోసం బాగా కష్టపడుతున్నారు. అందులో భాగంగా ఇప్పుడు రామ్ ఆంధ్రా కింగ్ తాలూకా.. శర్వానంద్ బైకర్ మూవీలతో మరికొద్ది రోజుల్లో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఇప్పటికే రెండు సినిమాలపై కూడా ఆడియన్స్ లో మంచి అంచనాలే ఉన్నాయి. ఆయా చిత్రాల మేకర్స్ రిలీజ్ చేసిన ప్రమోషనల్ కంటెంట్ కు ఆడియన్స్ నుంచి సాలిడ్ రెస్పాన్స్ వచ్చింది. ఒక్క వీడియోతో సోషల్ మీడియా షేక్.. బ్యాక్ గ్రౌండ్ తెలిస్తే షాక్.. అయితే ఇప్పుడు శర్వా, రామ్ రిస్క్ చేస్తున్నట్లు కనిపిస్తున్నారని కొందరు నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. ఎందుకంటే.. వారిద్దరి సినిమాలు రెండూ కూడా అఖండ 2 తాండవం రిలీజ్ అయిన దగ్గర్లోనే విడుదల కానున్నాయి. ఆంధ్రా కింగ్ తాలూకాకు కాస్త గ్యాప్ అయినా ఉన్నా.. బైకర్ మూవీ అఖండ 2 వచ్చిన నెక్స్ట్ డేనే రానుంది. నందమూరి బాలకృష్ణ లీడ్ రోల్ లో నటిస్తున్న అఖండ-2.. ఇప్పటికే ఆడియన్స్ లో మంచి అంచనాలు క్రియేట్ చేసుకుంది. ఇప్పటికే ప్రమోషన్స్ కూడా స్టార్ట్ అవ్వగా.. డిసెంబర్ 5వ తేదీన పాన్ ఇండియా రేంజ్ లో గ్రాండ్ గా రిలీజ్ కానుంది. అక్కడికి వారం ముందు నవంబర్ 28వ తేదీన ఆంధ్రా కింగ్ తాలూకా విడుదల అవ్వనుంది. స్టార్ డైరెక్టర్ తో విలక్షణ నటుడు! దీంతో అనుకున్నట్లు అఖండ-2 మూవీ బ్లాక్ బస్టర్ హిట్ అయితే కచ్చితంగా రామ్ మూవీపై ఎఫెక్ట్ పడుతుంది. ఒకవేళ ఆంధ్రా కింగ్ తాలూకా హిట్ అయినా కూడా అఖండ-2 వచ్చాక సినీ ప్రియుల దృష్టి అటు మల్లుతుంది. అందుకే థియేట్రికల్ రన్ పై ప్రభావం పడనుంది. వారం వరకు ఓకే అయినా ఆ తర్వాత వసూళ్లు తగ్గుతాయి. అదే సమయంలో బైకర్ మూవీ డిసెంబర్ 6వ తేదీన రిలీజ్ కానుంది. అఖండ సీక్వెల్ ముందు ఆ సినిమా తట్టుకోవాలంటే అదిరిపోయే టాక్ రావాలి. ఎందుకంటే అఖండకు పోటీగా రిలీజ్ అవ్వడమంటే మామూలు విషయం కాదు. బైకర్ వసూళ్లపై కచ్చితంగా ప్రభావం ఉంటుంది. అందుకే రామ్, శర్వా రిస్క్ చేస్తున్నారని అనేక మంది అభిప్రాయపడుతున్నారు. మరేం జరుగుతుందో.. బావ బావమరుదులు బాక్సాఫీస్ వద్ద ఎలాంటి రిజల్ట్ అందుకుంటారో వేచి చూడాలి.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt) APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur. ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell: 6303427710